హైదరాబాద్ వార్త



# డోంట్..కేర్




-నగరంలో ఫైర్ సేఫ్టీ లేకుండానే వ్యాపారాలు
-ఎన్ఓసి లేకుండానే వాణిజ్య సముదాయాల నిర్వాహణ
-రాజకీయ పరపతితో అనుమతులు పొందిన యజమానులు
-సాధారణ తనిఖీలు, నోటీసులతో సరిపెడుతన్న అధికారులు
-ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే హడావిడి

**హైదరాబాద్, జనవరి 16,ప్రభాతవార్త:** ధనార్జనే ధ్యేయంగా నగరంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, కమర్షియల్ బిల్డింగ్ యాజమాన్యాలు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నాయి. అవినీతికి మరిగిన వివిధ శాఖల అధికారులు నిబంధనలకు అనుగుణంగా లేకపోయినా బహుళ అంతస్తుల కార్పొరేట్ కార్యాలయాలు, ఆసుపత్రుల,క్లినిక్‌లకు అనుమతులిచ్చేస్తున్నారు. ఇక ఆయా శాఖల అనుమతులు లేకపోయినా చేతులు తడపడంతో చూసీ చూడనట్లుగా ఉత్తుత్తి నోటీసులతో సరిపెడుతున్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఏవైనా విషాద ఘటలు జరిగినప్పుడు మాత్రం హడావిడి చేస్తున్న పరిస్థితులు సర్వసాధారణంగా మారాయి. హైదరాబాద్‌లోని 90శాతం హాస్పిటళ్లు, వాణిజ్య సముదాయాల్లో ఫైర్‌సేఫ్టీ నిబంధనలు సక్రమంగా పాటించడం లేదు. ఈవిషయంపై గతంలో జీహెచ్ఎంసి కొరడా ఝు



లివించిన ప్పటికీ ఫలితం లేకపోయింది. గ్రేటర్‌లో అధి కారిక లెక్కల ప్రకారం దాదాపు 30 వేల వాణిజ్య భనాలు ఉన్నాయి. ఇందులో ఫైర్‌సేఫ్టీ ఉన్నవి 2500లోపు మాత్రమే. ఈలెక్కను 27వేలకుపైగా భవనాల్లో అధికారికంగా అగ్నిమాపక ఏర్పాట్లు లేవు. అనధికారికంగా వీటి సంఖ్య మరింత ఎక్కు వగా ఉంటుంది. వినియోగం, విస్తీర్ణాన్ని బట్టి 1000 చదరపు మీటర్లు, నిర్ణీత అంతస్తులు దాటిని భవనాల్లో ఫైర్‌సేఫ్టీ తప్పనిసరి. కానీ నగరంలో ఆపరిస్థితి లేదు. ఫైర్‌సేఫ్టీ ఉన్న భవనాల్లో నిర్వాహణ లోపంతో వినియోగించలేని పరిస్థితి. ప్లాన్ ప్రకారం భవనం నిర్మించారా..ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు ఉన్నాయా అనేది పరిశీలించాకే పట్టణ ప్రణాళికా విభాగం నివాసయేగ్య పత్రం (ఓసి) జారీ చేయాలి, కానీ దీనికి విరుద్ధంగా ఓసీలు ఇస్తున్నారు. దీంతో అగ్నిప్రమాదం జరిగితే క్షణాల్లోనే తీవ్రత పెరుగుతోంది. నిర్ణీత స్థాయి విస్తీర్ణం, ఎత్తు దాటిన భవనాల్లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు నియంత్రించేలా ఫైర్ ఎగ్జిట్వింగ షర్లు, ఫైర్ హైడ్రెంట్లు, స్రి ్రంక్లింగ్ సిస్టమ్, హోస్ రీల్స్, ఫైర్ అలారం ఏర్పాటు చేయాలి. అయితే మెజార్టీ భవనాల్లో నివారణ చర్యలు కనిపించడం లేదు.

**ప్రైవేట్ ఆసుపత్రులూ అంతే ..**

జీహెచ్ఎంసి రికార్డుల ప్రకారం 1700 హాస్పిటళ్ల 90శాతం హాస్పిటళ్లు ఫైర్‌సేఫ్టీ ప్రమాణాలకు సరిపడా ఉండకపోదం గమనార్హం. గతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఈవీడీఎం) హాస్పిటళ్లకు నోటీసులు జారీ చేసింది. ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించకపోతే..కఠిన చర్యలు తీసుకుంటామని..క్రిమినల్ కేసులు సైతం నమోదు చేసి భవనాలను సీల్ చేస్తామని హెచ్చరించింది. దీంతో 1013 హాస్పిటళ్లు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించామని సెల్ ఫ్డిక్లరేషన్ ఫామ్‌లను జీహెచ్ఎంసికి సబ్‌మిట్ చేశాయి. హాస్పిటళ్లు అందజేసిన వివరాలను పరిశీలించి అంతా సక్రమంగా ఉంటే నో అబ్జక్షన్ సర్టిఫికేట్ జారీ చేయాలని, నిబంధనలు పాటించని హాస్పిటల్ భవనాలను సీల్ చేయాలని భావించా రు. కానీ అది మధ్యలోనే ఆగిపోయింది.

**ఇవి తప ్పనిసరి..**

వాణిజ్యసముదాయాల చుట్టూ 4మీటర్ల ఖాళీ స్థలం వదలాలి. భవనాలు ముందు అద్దాలతో మూసివేయకుండా గాలి, వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. ప్రతి భవనంలో పదివేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకులు లేదా సంపులు ఉండాలి. నీటిని తోడటానికి మోటర్లు అమర్చాలి. నియంత్రిక ఉంటే చుట్టూ కంచే ఏర్పాటు చేయాలి. 45లీటర్ల ఫోమ్‌ట్రాలీ కంకరతో సోపిట్ ఏర్పాటు చేసుకోవాలి. అత ్యవసర వేళల్లో ఉపయోగించుక ఓవడానికి రెండో మెట్ల దారి ఉండాలి. అధికంగా విద్యుత్ వచ్చినప్పుడు సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్ల ఏర్పాటు చేసుకో వాలి. ఆసుపత్రులు, షాపింగ్ కా ంప్లెక్స్‌లు హోట ళ్లలో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించేం దుకు అగ్నిమాపక సిబ్బంది ఆరు నెలలకోసారి మాక్‌డ్రిల్ చేసి చూపించాలి.

# వాహనాల వేలం పూర్తి చేయండి

-నమోదు చేసిన కేసుల్లో చార్జీషీట్స్‌ను పకడ్బందీగా వేయాలి
- సమీక్షా సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ దశరథ్



సమావేశంలో మాట్లాడుతున్న డిసి పి.దశరథ్ తదితరులు

**హైదరాబాద్, జనవరి 16,ప్రభాతవార్త:** రంగారెడ్డి డివిజన్ పరిధిలోని 20 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో చాల కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్ డిస్పోజల్ చేయాలని, వాహనాల వేలాన్ని వెంటనే పూర్తి చేయాలని రంగారెడ్డి ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ పి.దశరథ్ అన్నారు. గురువారం తెలంగాణ ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో రంగారెడ్డి డివిజన్ ఎక్సైజ్ యంత్రాంగంతో సమీక్షా సమావేశం జరిగింది. 2700 కేజీల గంజాయితోపాటు డ్రగ్స్‌ను వెంటనే డిస్పోజల్ చేయాలని, 650 వాహనాలను వెంటనే వేలం వేయాలని సూచించారు. వీటితోపాటు ఎక్సైజ్ యంత్రాంగానికి ఉద్యోగ నియమాల పరిధిలోనే పని చేయాలని, ఎవ్వరు నిబంధలను అతిక్రమించిన సంస్థకు చెడ్డపేరు వస్తుందనే విషయాన్ని మరచిపోవద్దన్నారు. నమోదు చేసిన కేసుల్లో చార్జీషీట్‌లను సక్రమంగా వేస్తే శిక్షలు పడడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. శిక్షలు పడినప్పుడే నిందితుల్లో భయం పడుతుందాన్నారు. నిర్ధారించిన టార్గెట్స్‌ను పూర్తి చేయాలని, టార్గెట్స్ రావాలంటే నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను అరికట్టాలని, డ్రగ్స్ వినియోగంపై గట్టి నిఘా పెట్టి పట్టుకోవాలన్నారు. క్రైమ్ కంట్రోల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు బాగా పని చేయాలన్నారు. స్టేషన్ల వారిగా క్రైమ్, డిస్పోజల్ సామాగ్రిపై సమీక్షించారు.

ఈసమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్, శంషాబాద్, మేడ్చల్, మాల్కాజ్‌గిరి, సరూర్‌నగర్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్లు కృష్ణప్రియ, ఫయాజోదీ ్దన్, కె.నవీన్‌కుమార్, ఉజ్వల రెడ్డి, విజయభాస్కర్‌తోపాటు అన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఇతర స్థాయి యంత్రాంగం హాజరయ్యారు.

# జంట హత్యల కేసులో ముగ్గురు హంతకుల రిమాండ్

- విడియోలు తీయొద్దన్నందుకు హతమార్చిన దుండగులు - సెక్స్ వర్కర్‌గా మారిన మహిళ

**నార్సింగి, జనవరి 16 ప్రభాతవార్త :** హైదరాబాద్ నగర శివారు పుప్పాలగూడలో జరిగిన జంట హత్యల కేసు మిస్టరీని నార్సింగి పోలీసులు ఛేదించారు. గురువారం ముగ్గురు హంతకులను రిమాండ్‌కు తరలించారు. రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... మధ్యప్రదేశ్ రాష్ట్రం సిద్ది జిల్లాకు చెందిన రాహూల్ కుమార్ సాకేత్(26) డ్రైవర్, రాజ్ కుమార్ సాకేత్(22), ఆఫీస్ బాయ్, సుఖేంద్ర కుమార్ సాకేత్(30) హౌస్ కీపర్, చత్తీస్‌ఘర్ రాష్ట్రం ముంజెలి జిల్లాకు చెందిన అంకిత్ సాకేత్(25)లు నలుగురు స్నేహితులు. వీరంతా రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం నానక్‌రాంగూడలో నివసిస్తున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం సిద్ది జిల్లాకు చెందిన బిందు(25) తన భర్త, ముగ్గురు బిడ్డలతో కలిసి వనస్థలిపురంలో ఉంటుంది. ఈమె సెక్స్‌వర్కర్‌గా మారింది. అందరూ ఒకే రాష్ట్రం, ఒకే జిల్లాకు చెందిన వారు కావడంతో బిందు తన భర్త, ముగ్గురు బిడ్డలను వదిలేసి ఇదే నెల మొదటి వారంలో నానక్‌రాంగూడకు వచ్చి మృతుడు, హంతకులతో కలిసి ఉంటుంది. భర్త తన భార్య బిందు కనిపించడం లేదని వనస్థలిపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రాహూల్ కుమార్ సాకేత్ బిందుతో గడుపుతూ వీడియో తీసేందుకు యత్నించాడు. ఇందుకు ఆమె నిరాకరించింది. ఇదే విషయంను బిందు అంకిత్ సాకేత్‌కు చెప్పింది. అంకిత్ సాకేత్ రాహూల్ సాకేత్‌ను వీడియో ఎందుకు తీయాలని మహిళపై ఒత్తిడి తెచ్చావని, మరోమారు అలా చేయవద్దని హెచ్చరించాడు. ఇది అవమానంగా భావించిన రాహూల్ సాకేత్, అంకిత్ సాకేత్‌ను చంపాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకు తన స్నేహితులైన రాజ్ కుమార్ సాకేత్, సుఖేంద్ర కుమార్ సాకేత్‌ల సహాయం తీసుకున్నాడు. ముందస్తు పతకం ప్రకారం... బిందును రూ.4.వేలకు అంకిత్ సాకేత్ ద్వారానే బుక్ చేయించి, వారిద్దరిని తీసుకొని ఈ నెల 11.వ, తేదీన ఆటోలో రాహూల్, రాజ్ కుమార్, సుఖేంద్రలతో కలిసి గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామ శివారుల్లో ఉన్న నిర్మానుష్య ప్రాంతంలోకి వెళ్లారు. అక్కడ మహిళతో కలిసి సుఖేంద్ర కుమార్ గడిపేందుకు పక్కకు వెళ్లారు. అదే సమయంలో రాహూల్, రాజ్ కుమార్‌లు ఇద్దరూ కలిసి అంకిత్‌పై కత్తితో దాడి చేసి, కింద పడేసి బండరాయితో మోదీ హతమార్చారు. ఈ దాడిలో వారిద్దరి చేతులకు కూడా గాయాలయ్యాయి. ఆ తరువాత సుఖేంద్రను పక్కకు జరిపి బిందు తలపై బండరాయితో మోదీ కర్కషంగా హతమార్చారు. అనంతరం 12.వ,తేదీ తెల్లవారు ఝామున ముగ్గురు హంతకులు కలిసి తమ స్వస్థలానికి బయలుదేరి వెళ్లారు. మృతదేహాలను నార్సింగి పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

మృతదేహాల వద్ద లభించిన క్లూస్, ఫోన్‌కాల్స్, సీసీ ఫుటేజీల ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించారు. మధ్యప్రదేశ్‌కు వెళ్లి ముగ్గురు హంతకులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి మృతులిద్దరి ఫోన్లను రికవరీ చేశారు. గురువారం నార్సింగి పోలీసులు ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు.

## దక్షిణ మధ్యరైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా రమేష్

**తార్నాక, జనవరి 16 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ గా ఎన్. రమేష్ సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్ 1992 బ్యాచ్‌కి చెందినవారు. ట్రాక్ కిలోమీటర్లు, రైళ్ల కార్యకలాపాల నిర్వహణ, ఆదాయ పరంగా భారతదేశంలోని అతిపెద్ద రైల్వే జోన్లలో ఒకటైన దక్షిణ మధ్య రైల్వేకు ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్(పి.సి.సి.ఏం)గా ఎన్. రమేష్ రమేష్ బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ మరియు లా (బి.ఎస్సీ, బి.ఏ., ఎల్.ఎల్.బి) లలో పట్టభద్రులు. ప్రస్తుత నియామకానికి ముందు వారు నైరుతి రైల్వేలో చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్‌గా విధులను నిర్వర్తించారు. 30 సంవత్సరాల తన రైల్వే కెరీర్ లో, భారతీయ రైల్వేలలో బెంగళూరు డివిజన్‌లో సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ మరియు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, న్యూఢిల్లీలోని గౌరవ రైల్వే మంత్రికి డైరెక్టర్, పబ్లిక్ గ్రీవెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కోఆర్డినేషన్, నైరుతి రైల్వేలో చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్, చీఫ్ కమర్షియల్ మేనేజర్, చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్ వంటి అనేక కీలక పదవులను నిర్వహించారు. ఆయన భారత ప్రభుత్వ జాయింట్ సెక్రటరీగా ఎంపానెల్ చేయబడ్డారు. 2014, 2019 సంవత్సరంలో రైల్వే మంత్రి వద్ద ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సమన్వయ అధికారిగా పనిచేస్తున్నప్పుడు వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికన రైల్వే ప్రాజెక్టులను చేపట్టడానికి భారత రైల్వేలతో ఒక ఏం.ఓ.యు (అవగాహన ఒప్పందం)పై సంతకం చేయడానికి ఆయన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

## కెబిహెచ్‌బి కాలనీలో ఘోర అగ్నిప్రమాదం..

**కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 16, ప్రభాతవార్త**

కేపీహెచ్బీ కాలనీలో ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఓ టిఫిన్ సెంటర్లో అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు గమనించి అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 2 బైకులు, హోటల్ ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విధి నిర్వహణలో గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి




**హైదరాబాద్, జనవరి 16,ప్రభాతవార్త:** విధులు నిర్వహిస్తుండగా గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందిన విషాదకర సంఘటన ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..వినయ్ భాస్కర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇదే సమయంలో ఫిట్స్ రావడంతో గమనించిన తోటి సిబ్బంది వెంటనే అతన్ని స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు గుండె పోటు వచ్చిందని నిర్ధారించారు. చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి రెండోసారి గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. గుండెపోటుతో మృతి చెందిన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వినయ్ భాస్కర్ మృతదేహనికి ఎస్ఆర్‌నగర్ సీఐ శ్రీనాథ్‌రెడ్డి ఇతర సిబ్బంది నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రంలో డీఐ గోపాల్, ఎస్ఐలు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 75 వేలు గూగుల్ పే చేయించుకుని ఉడాయించిన ఆంగతకుడు

- మలక్ పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు

**మలక్ పేట ,జనవరి 16, ప్రభాతవార్త :** అత్యవసరంగా ఉందని గుర్తుతెలియని వ్యక్తి అభ్యర్థన మేరకు షాపు నిర్వాహకుడు రూ .75,000 గూగుల్ పే చేసిన వెంటనే గుర్తు తెలియని వ్యక్తి ఉదాయించడంతో సదరు బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ సంఘటన మలక్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం... మలక్ పేట ముంతాజ్ కాలేజీ రోడ్లో తిప్పన్న జనార్ధన్ రెడ్డి జిరాక్స్ స్టోర్స్ నిర్వహిస్తున్నారు. ఓ గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై షాపులోకి వచ్చి తనకు అత్యవసరంగా ఉందని రూ.75,000 వేలు గూగుల్ పే చేయాలని, క్యాష్ ఇస్తానని నమ్మించాడు. అతని మాటలను విశ్వసించిన జనార్ధన్ రెడ్డి తన గూగుల్ పే నుంచి నగదు ట్రాన్స్ఫర్ చేశాడు. గుర్తుతెలియని వ్యక్తి వెంటనే ద్విచక్ర వాహనంలో డబ్బులు ఉన్నాయని తీసుకువస్తానని బయటకు వచ్చి అక్కడి నుంచి తన ద్విచక్ర వాహనంతో ఉడాయించాడు. దీంతో బాధితుడు తాను మోసపోయనని గ్రహించి తన బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ చేయించాడు. అప్పటికే గుర్తు తెలియని వ్యక్తి అందులో నుంచి రూ .50 వేలు డ్రా చేయడం జరిగింది. దీంతో బాధితుడు మలక్ పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి

-నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్




**పంజగుట్ట, జనవరి 16 (ప్రభాతవార్త):** రోడ్డు భద్రతా విద్యను చిన్న వయసులోనే ప్రారంభించాలని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ కోరారు. గురువారం ట్రాఫిక్ భద్రత, మహిళల భద్రత, సైబర్ క్రైమ్‌లపై అవగాహన కల్పించేందుకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో హైదరాబాద్ సిటీ పోలీసు స్టాల్స్‌ను ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. హైదరాబాద్ సిటీ పోలీసులు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ , ఇతర ముఖ్యమైన సేవలకు ఉపయోగించే అధునాతన సాంకేతికతలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. ప్రతియేటా పెద్ద సంఖ్యలో సందర్శకులను ఆకర్షిస్తున్న ఈ ఎగ్జిబిషన్ చారిత్రక ప్రాధాన్యతను సిటీ ఎపోలీస్ కమీషనర్ హైలెట్ చేశారు. ఈ పోలీసు ఎగ్జిబిషన్ ప్రజలు ముఖ్యంగా తమ పిల్లలతో సందర్శించి నట్రాఫిక్ భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించడంపై అవగాహన పెంచుకోవాలని సీపీ కోరారు. రోడ్డు భద్రతా విద్యను చిన్న వయసులోనే ప్రారంబభించాలని ఉద్ఘాటించారు. పోలీసు స్టాల్స్ కోసం స్థలాన్ని ఉకేటాయియించిన స్థలాన్ని అందదించినందుకు ఎగ్జిబిషన్ సొసైటీకి సీపీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ఎగ్జిబిషన్ సొసైటీకి మద్దతు కొనసాగిస్తున్నామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అదనపు కమీషనర్ విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ కోటి మందికి పైగా జనాభా ఉన్న హైదరాబాద్‌లో అందరికీ నరటాఫిక్ రూల్స్ పాటించాలని మేము చెప్పలేము. ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నగర ఎపోలీసు ఉన్నతాధికారులు రాహుల్ హెగ్డే, అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, కవిత, లావణ్య, రామ్‌దాస్ తేజ తదితరులు పాల్గొన్నారు

## నేడు గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**మెహిదీపట్నం, జనవరి 16, ప్రభాతవార్త :** గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం జరుగనుంది. చైర్మన్‌గా తల్లారి మల్లేష్, వైస్ చైర్మన్‌గా కావాలి చంద్రశేఖర్, సభ్యులుగా షేక్ మహమ్మద్ మునీర్ హమ్మద్, కురవ పాండు, జె. లక్ష్మారెడ్డి, బండారి శంకర్, బొక్క ప్రహ్లాద్ రెడ్డి, మహమ్మద్ అబ్దుల్ వసీం, ఏ.గణేష్ రెడ్డి, కె.మధుసూదన్ రెడ్డి, గొంగడి ఓం ప్రకాష్ రెడ్డి, ముంగి రఘుపాల్ రెడ్డి, కె.జగన్నాథ్ రెడ్డి, ఆర్.వెంకట్ రెడ్డిలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, గౌరవ అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, తుమ్మల నాగేశ్వర్ రావు, ధనసరి అనసూయ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దిన్, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి, టిఎమ్ ఆర్ ఈఐఎస్ ఎం.డి ఫహీ్మా ఖురేషి, కాంగ్రెస్ పార్టీ కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల ఇన్ ఛార్జులు ఉస్మాన్ బిన్, ఫెరోజ్ ఖాన్‌లు హాజరవుతున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ తల్లారి మల్లేష్ తెలిపారు. కార్యక్రమంలో రైతులు, వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ముంచుకొస్తున్న నిమోనియా ముప్పు

-ఆసుపత్రుల్లో పెరుగుతున్న చిన్నారులు
-ప్రతి 10 మంది పిల్లల్లో నలుగురికి నిమోనియా వ్యాధి
-పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెంచాలంటున్న నిపుణులు

**హైదరాబాద్ జనవరి 16 ప్రభాతవార్త**

నగరంలో చిన్నపిల్లల్లో వేగంగా వ్యాధులు తీవ్రంగా ప్రభలుతున్నాయి. ప్రతి 10 మంది పిల్లల్లో నలుగురికి నిమోనియా వ్యాధితో బాధపడుతున్నారు. దీంతో నీలోఫర్ ఆసుపత్రికి తాకిడి ఎక్కువైంది. తల్లిదండ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నపిల్లల్లో వేగంగా వ్యాపించే అంటువ్యాధి నిమోనియా. చిన్న పిల్లల్లో జలుబు చేస్తే న్యూమోనియా వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఐదేండ్లలోపు చిన్నారుల్లో సంభవిస్తున్న మరణాల్లో 20శాతం కేవలం న్యూమోనియా కారణంగానే చినిపోతున్నారని జరుగుతున్న సంఘటనలు, వైద్యులు ఇచ్చే నివేదికలు తెలుపుతున్నాయి. నీలోఫర్ ఆసుపత్రికి నిమోనియాతో వచ్చే పిల్లల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. చలికాలంలో ఈ వ్యాధి మరింత విస్తరించే అవకాశం ఉంది. నిమోనియా వ్యాధి ప్రతి సంవత్సరం సుమారు నాలుగు లక్షల మంది చిన్నారులను ఈ వ్యాధి కబళిస్తోంది. ఏటా 45కోట్ల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నారు. వీరిలో 40లక్షల మంది మృతి చెందుతున్నారు. మృతుల్లో చిన్నపిల్లలు 16లక్షల మంది వరకు ఉంటున్నారు. ప్రతి నిమిషానికి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు 100 మంది ఈ వ్యాధిబారిన పడుతున్నారు. అలాగే ప్రతి గంటకు 50 మంది పసిపిల్లలు ఈ వ్యాధితో ప్రాణాలు కోల్పోతున్నారు. దేశంలో ఇదే అతిపెద్ద ప్రాణాంతక వ్యాధిగా తయారైంది. చిన్నపిల్లల్లో జలుబు చేస్తే న్యూమోనియా సోకే ప్రమాదం అధికంగా ఉంది. ఈ వ్యాధి సోకిందంటే పిల్లలు శ్వాస తీసుకోవడానికి అనేక ఇబ్బందులు పడతారని, వారిలో ఆయాసం ఎక్కువగా కనిపిస్తోంది. చల్లగాలి తగిలినా, చల్లని పదార్థాలు తీసుకున్నా నిమోనియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధి సాధారణంగా శీతాకాలంలో ప్రబలుతోంది. ఊపిరితిత్తుల్లో నిమ్ము చేరడం వల్ల తీవ్రమైన దగ్గు..దుర్వాసనతో కూడిన కఫం, సక్రమంగా ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి. ఈ వ్యాధి చాలా ముదిరితే మరింత ప్రమాదకరం. కొంత మందికి అస్తమా తీవ్రరూపం దాల్చి నిమోనియాగా మారుతుంది. ఊపిరితిత్తుల చుట్టూ వ్యర్థాలు చేరిపోయి, బ్యాక్టీరియా పెరగడం వల్ల న్యూమోనియా వస్తుంది.

**నీలోఫర్ ఆసుపత్రికి పెరుగుతున్న రోగులు..**

నీలోఫర్ ఆసుపత్రికి నిమోనియా వ్యాధితో బాధపడుతున్న వారి చేరికతో కిటకిటలాడుతోంది. పిల్లల సంఖ్య పెరుగుతుండడంతో సంఖ్య కాస్తా 60 శాతంగా ఉంది. అత్యవసరమైన పిల్లలకు ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకుని చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం న్యూమోనియా పిల్లలకు త్వరగా వచ్చే అవకాశాలు అధికంగా ఉందని, తల్లిదండ్రులు పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆర్‌సీవీ వల్ల నిమోనియా వస్తుందది. సైఫ్టోకోకస్ బ్యాక్టీరియాతోనూ ఈ వ్యాధి సంక్రమిస్తుందది. నిమోనియా రెండు రకాలున్నాయి. వ్యాధి నిరోధక శక్తి తగ్గినప్పుడు నిమోనియా వస్తుంది. దీన్ని కమ్యూనిటీ అక్వైర్డ్ నిమోనియా అంటారు. రెస్పిరేటరీ పిన్ననషియల్ వైరస్ రైవోవైరస్, ఇన్‌ఫ్లూయెంజా వైరస్ దీనికి కారణం. ఇతర వ్యాధుల చికిత్స కోసం ఆసుపత్రులలో అత్యధిక కాలం ఉన్నవారిలో వచ్చేనిమోనియా హాస్పిటల్ అక్వైర్డ్ న్యూమోనియా అంటారు.

**నిమోనియా చికిత్స ఎలా అందిస్తారు**

యాంటిబయోటిక్స్ ఇవ్వడం ద్వారా ఏడు నుంచి పది రోజుల్లో నిమోనియా వ్యాధిని తగ్గించవచ్చు. అన్నిరకాల నిమోనియాకు చికిత్స ఒకేలా ఉండదు. వ్యాధి కారణాలను, లక్షణాలను అనుసరించి చికిత్స అందిస్తారు. అలాగే దీనికి అనేక వ్యాక్సీన్‌లు అందుబాటులోకి వచ్చాయి. వ్యాధి తీవ్రతను బట్టి ఇంజెక్షన్‌ల రూపంలో యాంటిబయోటిక్స్‌ను ఇస్తారు. కనీసం పది రోజులు ఇలా మందులు వాడాలి. ఈ సమయంలో ఫ్లుయిడ్స్ ఆక్సిజన్ కూడా అవసరమవుతాయి. పది రోజుల తర్వాత మళ్లీ పరీక్షలను నిర్వహించి ఆసుపత్రిలోనే ఉంచి, చికిత్స అందించాలి. అవసరమైతే చికిత్సను బట్టి ఐసీయులో ఉంచి చికిత్స అందించాల్సి ఉంటుంది.

**నిమోనియా రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి**

చిన్న పిల్లలకు చలిగాలి తగలకుండా చూడాలి. శానిటైజర్, మాస్కులు ధరించాలి. ఐస్‌క్రీమ్‌లు, కూల్‌డ్రింక్‌కు దూరం ఉండాలి. చల్లగా ఉండే ఆహార పదార్థాలను పెట్టకూడదు. పొగతాగే వాళ్ళకు దూరం ఉండాలి. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. పిల్లలను ఎత్తుకునే ముం దు, వారికి ఆహారం తినిపించేటప్పుడు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. పిల్లలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. జనం గుంపులుగా ఉండే చోట్లకు పిల్లలను తీసుకెళ్ళకూడదు. తుమ్మ, దగ్గు వచ్చి నప్పుడు పిల్లలకు దూరం ఉండాలి. పిల్లలకు ఐదేండ్లు దాటే వరకు తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలి.

**నిమోనియా వ్యాధిపై అవగాహన అవసరం :డాక్టర్ మంచుకొండ రంగయ్య**

నిమోనియా వ్యాధిపై ప్రజల్లో సరైన అవగాహన లేదని ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు, విద్యానగర్‌లోని న్యూయో బీబీసీ చిల్డ్రన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మంచుకొండ రంగయ్య తెలిపారు. ఈ వ్యాధి తీవ్రతకు గుర్తించి ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించినట్లయితే లక్షలాది మంది పిల్లల్ని కాపాడుకోవచ్చునని, న్యూమోనియా వ్యాధి విషయంలో ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోకపోవడం, వ్యాధికి గురైన తర్వాత సరైన సమయంలో వైద్యం అందకపోవడం కారణంగా పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని, దేశంలో నిమోనియా భారినపడి చనిపోతున్న పిల్లలంతా ఐదేండ్లలోపు వారే కావడం మరింత విషాదమని, ఈ మధ్యకాలంలోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ), యూనిసెఫ్‌లు ఆందోళన వ్యక్తం చేశాయని అన్నారు. శ్వాసక్రియలో అత్యంత కీలకమైన ఊపిరితిత్తులు ఇన్‌ఫెక్షన్‌కు గురికావడమే నిమోనియా అంటువ్యాధి అని, ఇన్‌ఫ్లూయెంజా బ్యాక్టీరియా వల్ల అది ఒకరి నుంచి ఒకరికి వ్యాపించడం, దగ్గడం, తుమ్మడం, ద్వారా ఎక్కుగా ఇది ఎదుటివారి నుంచి పిల్లలకు సోకుతుంది. దీని వల్ల ఊపిరితిత్తుల్లో నీరులేక కళ్ళె చేరడంతో పాటు శ్వాసగ్రంధులు మూసుకుపోతాయి. ఫలితంగా వారు ఊపిరి తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. దీంతో నిమోనియా వైరస్ వారిలో వేగంగా ప్రవేశిస్తోంది. ఈ వ్యాధి సోకినవారు దగ్గినప్పుడు వారిలో ఉండే వైరస్ గాలి తుంపర్ల ద్వారా ఇతరులు ఊపిరితిత్తుల్లోకి చేరుకుంటాయి. కాబట్టి కొద్దిమందిలో మాత్రమే వ్యాధి ప్రబలే అవకాశం ఉంది. ఈ వ్యాధి ఇతరులకు రాకుండా ఉండాలంటే దగ్గినప్పుడు మోహానికి అడ్డంగా రుమాలు ఉంచుకోవడం ఎంతైనా ఉంచిది.

## రైతు ధర్నాను సందర్శించిన నేతలు

**షాబాద్, జనవ6 16, ప్రభాతవార్త:** షాబాద్ మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం నిర్వహించే రైతు ధర్నా సభా స్థలాన్ని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మాయ మాటలు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వాన్ని అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను రైతు మహాధర్నాలోకెటిఆర్ ఎక్కడికి అక్కడఎండగడతారన్నారు. జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు పెద్దసంఖ్యలోపాల్గొనివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నేత పట్నం అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.

## విశ్రాంత సైనికులకు ఘన సన్మానం

**శంకర్‌పల్లి, జనవరి 16, ప్రభాతవార్త:** భారత సైనికుల దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో విశ్రాంత సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సైనికుల సేవలను గుర్తిస్తూ సామాజిక సమరసత వేదిక శంకర్‌పల్లి ఆధ్వర్యంలో గురువారం ఘనంగాసన్మానించివారి సేవలను గుర్తుచేసుకున్నారు. సన్మాన కార్యక్రమంలో జి.గాయత్రి మాట్లాడుతూ.. భారతదేశానికి జవాన్లు, రైతులు రెండు కళ్ళ లాంటి వారన్నారు. దేశాన్ని కాపాడే జవాన్లు, పంట పండించే రైతులు దేశానికి ఎంతో ముఖ్యమన్నారు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు ప్రభాకర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, ఆనందం శేఖర్ రెడ్డి, రమేష్, సామాజిక సమర్థత సహవిభాగ్ కన్వీనర్ శ్రీ దామోదర్‌రెడ్డి, సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌చారి, బాలాజీ, హరిశంకర్, జంగయ్య, లక్ష్మారెడ్డి, శ్రీను, ఆకాష్, నితిన్, వికాస్, వైభవ్, శిరీష, నికితలు పాల్గొన్నారు.

## వృద్ధులకు సేవ చేయడం అదృష్టం



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సదాలక్ష్మీ

**నవాబుపేట జనవరి 16,ప్రభాతవార్త** : వృద్ధులకు సేవలు చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు గ్రేస్‌స్వచ్ఛంధ సేవావ్యవస్థాపకురాలు సదాలక్ష్మీ అన్నారు. గురువారం పులుమామిడిలో సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తులు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో ఎన్నోసాధించి అలసినవృద్ధులు ఇతరుల సహాయంకోసం ఎదురు చూస్తున్న తరుణంలో వారికి మేమున్నామని అభయం అందించడంతో వారికిఎనలేని సంతృప్తి లభిస్తుందని అన్నారు.ఈ నేపథ్యంలోనే వృద్ధులనుఅక్కున చేర్చుకుని సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రంలో స్థానిక మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరానికి రైతుభరోసా



పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

**జిల్లెడుచౌదరిగూడ, జనవరి 16,ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయం చేస్తున్నప్రతిఎకరానికిరైతుబరోసానుప్రభుత్వం అందిస్తుందని తహసీల్దారు జగదీశ్వర్‌అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన సర్వేలో భాగంగా మండలంలోని వనంపల్లి, రావిర్యాల, పెద్ద ఎల్కిచర్ల గ్రామా లలో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతుల భూములను పరిశీలించారు. గ్రామాలలో ముఖ్యంగా లేఅవుట్‌లు, పరిశ్రమలు,ఇళ్లనిర్మాణ స్థలాలను గుర్తించనున్నట్లు ఆయన పెర్కొన్నారు. కార్యక్రమంలో మండలవ్యవసాయ అధికారిరాజేందర్‌రెడ్డి, పాల్గొన్నారు

### పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తుకు గడువు పెంపు

**వికారాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :** 2024-25 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని వివిధ ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోనుటకు గడువు తేదీ మార్చి 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యన్. మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అందరూ గమనించి విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ పోస్ట్ మెట్రిక్ (ఫ్రెష్, రె న్యువల్) కోసం ఈ-పాస్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రత్యేకంగా అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం నూతన ప్రక్రియ విదానంలో 3 దశల్లో దరఖాస్తు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. డెమో అతంటికేషన్, బయోమెట్రిక్ అతంటికేషన్,దరఖాస్తు నమోదు నూతన మార్గదర్శకాల ప్రకారం విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క వార్షిక ఆదాయం రూ.2,50 లక్షలు మించకూడదని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ అంతా ఈ పాస్ వెబ్సైట్ లో ఉందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని సంబంధిత కళాశాల యాజమాన్యాలు ఎస్సీ విద్యార్థులకు తగు సూచనలు చేసి వారు 100 శాతం రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

### అనాధ శవానికి అంత్యక్రియలు

**కడ్తాల్, జనవరి 16, ప్రభాత వార్త** : కడ్తాల్ పట్టణ కేంద్రంలోని ప్రజా చౌక్ వద్ద తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక, వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించినటువంటి ప్రజా మరుగుదొడ్ల వద్ద అదనపు గదిలో కడ్తాల్ గ్రామానికి చెందినటువంటి అనాధ వృద్ధుడు రాములు 80, సంవత్సరాలు ఇదే గదిలో గత కొన్ని సంవత్సరాలుగా ఉండడం జరిగింది. ఆయననిన బుధవారం సాయంత్రం మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కేశని యాదయ్య, చెన్న మోని శేఖర్, మీగడి అంజయ్య, బొల్ల జంగయ్య, కేశని శ్రీరాములు, ఎర్రోళ్ల చెన్నయ్య, శ్రీకాంత్, వివేకానంద యూత్ అధ్యక్షులు సిలివేరు మాదవులు, రావుల కుమార్ గౌడ్, బొల్ల సత్యనారాయణ, మూడ బాలయ్య, రాజు ,శివ కుమార్, క్యామ మహేష్, కేశని బాల కృష్ణ, తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక సభ్యులు గ్రామ పెద్దలు నాయకులు, యువజన సంఘం సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### రైతు భరోసా భూములు పరిశీలించిన అధికారులు

**తలకొండపల్లి జనవరి 16 ;ప్రభాతవార్త;**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు భరోసా పథకానికి సంబంధించిన వివరాలుసేకరించేందుకుగురువారం నాడు మండలాధికారులు రైతుల భూములు పరిశీలించారు. గురువారం నాడు తలకొండపల్లి మండల తాసిల్దార్ నాగార్జున, మండల ఎంపీడీవో శ్రీకాంత్ ఆధ్వర్యంలో అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఆయా గ్రామాలలోని ప్రభుత్వ భూముల పరిశీలన, గుట్టలు, ప్లాట్లు చేసిన సర్వేనెంబర్ వివరాలు తదిత వివరాలను రైతులను గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా కింద రైతుల భూములను ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పరిశీలించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో శ్రీకాంత్, వ్యవసాయ అధికారి రేణుక, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బుద్ధిస్ట్ సైట్ ఫణిగిరి చిత్ర ప్రదర్శన







**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:**
సూర్యాపేటకు చెందిన ప్రముఖ చిత్రకారుడు, కార్టూనిస్ట్ హైదరాబాద్ నుండి 120కి,మీ. దూరం లోని సూర్యాపేట జిల్లా, నాగారం మండలంలో ఉన్న తెలంగాణలో అతిపెద్ద బుద్ధిస్ట్ సైట్ "ఫణిగిరి "పై 100చిత్రాలు వేసి భారతదేశం వ్యాప్తంగా ఆలోచింప చేస్తున్నాడు శిరంశెట్టి ఆనంద్. పేద రైతు కుటుంబంలో పుట్టిపెరిగిన తన పుట్టిన ఊరుపై ప్రేమతో రెండు వేల సంవత్సరాల క్రితం బౌద్ధ చరిత్రపై పరిశోధించి నాడు బౌద్ధ జీవన విధానం తవ్వకల్లో బయల్పడిన శిల్పాలు కొండ చుట్టూ ప్రకృతి అందాలు చిత్రాలుగా మలచి ఈనెల 11వ తేదీ నుండి గురువారం వరకు ఆరు రోజులు హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ లో ఆర్ట్ ప్రదర్శన పెట్టారు, ఆర్ట్ పుస్తకావిష్కరణ కూడా చేశారు. పలువురు ప్రముఖులు,ప్రజలు ఎగ్జిబిషన్ తిలకించి ఆనంద్‌ను అభినందిస్తున్నారు. ఆర్ట్ పుస్తకాలు కూడా కొనుగోలు చేశారు.

## చేనేతకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి : డాక్టర్ చిక్కా దేవదాస్

**చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి చేనేత పై చేనేత కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే చేనేత ను జౌళి శాఖను విడదీసి చేనేతకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేసి రెండు వేలకోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి విడుదల చేయాలని చేనేత వర్గాలు చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లిలో జరిగిన సభలో డాక్టర్ చిక్కా దేవదాస్ మాట్లాడారు. కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోగాగతంలో ఉన్న పథకాల పేర్లు మార్చి కోతలు విధిస్తూ సంవత్సర కాలం గడుస్తున్న నేతన్నలకు ఉపాధి కల్పన కోసం మహిళల స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్న మహిళలకు సంవత్సరానికి రెండు చీరల చొప్పున ఇస్తామని వాటిని తెలంగాణ రాష్ట్రములోనే ఉత్పత్తి చేయించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించక పోవడం చేనేత కార్మికులను మోసం చేయడమే అని చిక్కా దేవదాసు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఏడాదిలోనే ఆర్థిక ఇబ్బందులకు తోడు ఉపాధి లభించక 27 మంది చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారని, బాధిత కుటుంబాలకు ఇప్పటివరకు ప్రభుత్వ సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు గత 11 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా, టెస్కోకి పాలకవర్గాన్ని నియమించకుండా కాలయాపన చేయడం వల్ల సహకార సంఘాలు దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా నిర్వహించక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



ప్రసంగిస్తున్న చేనేత వర్గాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాస్

# బిజెపి రాజ్యాంగ హక్కులను హరించివేస్తోంది

### -పి ఓ డబ్ల్యు జాతీయ నాయకురాలు సంధ్య

**చిక్కడపల్లి జనవరి 16 ప్రభాతవార్త:** బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగం కల్పించిన హక్కుల సైతం కాలరాస్తోందని మహిళా సంఘాల నాయకులు విమర్శించారు. హిందూ మతోన్మాద రాజ్యం గా మలచడానికి ప్రయత్నం చేస్తున్నదని, మైనార్టీలపై దాడులు, ప్రజాస్వామిక వాదుల అరెస్టులు, హత్యలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యు) ఆధ్వర్యంలో 24న మంచిర్యాలలో నిర్వహించతలపెట్టిన ఐక్యతా సభనుకు సన్నాహక సమావేశం జరిగింది. పి ఓ డబ్ల్యు జాతీయ నాయకురాలు వి సంధ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగ కార్పోరేటికరణకు వ్యతిరేకంగా రైతాంగం పెద్ద ఎత్తున సంవత్సర కాలం పాటు ఉద్యమించిందని, మోడీ క్షమాపణలు చెప్పి తెచ్చిన చట్టాలను రద్దు చేశారని. తిరిగి నేడు మూడోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం మరో రూపంలో ఈ చట్టాలను ముందుకు తీసుకొస్తున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఆందోళన కొనసాగుతోందని, తెలంగాణ రాష్ట్రంలో సైతం అభివృద్ధి పేరుతో, ఫార్మా కంపెనీల పేరుతో, పారిశ్రామిక కారిడార్ పేరుతో రైతులకు భూములను లేకుండా చేస్తున్నారన్నారు. ఫలితంగా మహిళల ఉపాధి తగ్గిపోతుండడంతో పాటు తరుగుతున్న ఉపాధి అవకాశాలు మహిళలపై హింసను పెంచుతున్నాయన్నారు. జీవనోపాధి లేని పరిస్థితులను కల్పిస్తున్న కార్పొరేటీకరణకు, పురుషాధిపత్యాన్ని స్థిరీకరిస్తున్న మతోన్మాదానికి, ప్రభుత్వాల మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంఘటిత మహిళా ఉద్యమాల నిర్మాణమే మహిళా సంఘాల ప్రధాన కర్తవ్యంగా ముందుకు వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ప్రగతిశీల మహిళా సంఘాల ఐక్యతా సభను జయప్రదం చేయాలని, మహిళా ఉద్యమ నిర్మాణంలో ప్రధాన భూమికను పోషించాలని కోరారు. పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి అనసూయ, అందే మంగ, జి ఝాన్సీ, వై గీత,పద్మ, భారతీ ,ప్రేమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల అభివృద్ధికోసం పాటుపడతా

-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ మాదిగ

**కుల్కచర్ల, జనవరి 16, ప్రభాతవార్త:**
అనగారిన వర్గాలు, దళిత వర్గాల కోసం నిరంతరం శ్రమిస్తానని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ మాదిగ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో నూతనంగా మండల కమిటీని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కొమ్ము శ్రీనివాస్ మాదిగ కు పలువురు నాయకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి బైండ్ల బాలకృష్ణారావు, మండలకోశాధికారిచివరి చుక్కయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ నాగరి వెంకట్‌రాములు, నాగని ఎల్లయ్య, సలహాదారులు బైండ్ల రామచందర్, కమాన్పల్లి వెంకటయ్య, మాజీ గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, సలహాదారు దొమ్మ బాబయ్య, దళిత సంఘం గ్రామ అధ్యక్షులునర్సింలు,నాగని పాపయ్య, కమిటీసభ్యులు పాల్గొన్నారు..

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జనవరి 16, ప్రభాతవార్త:**
వేసవి కార్యాచరణ పనుల కారణంగా శుక్రవారం గంటన్నర పాటు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11కెవి ఘట్‌కేసర్ ఫీడర్ పరిధిలోని ఘట్‌కేసర్ పట్టణం, 11 కెవి ఎన్ఎఫ్‌సీనగర్ ఫీడర్ పరిధిలోని బుగ్గానగర్, అంబేద్కర్‌నగర్, 11 కెవి హెచ్‌పిసిఎల్ ఎక్స్‌ప్రెస్ ఫీడర్ పరిధిలోని హెచ్‌పిసిఎల్, విబిఐటీ కళాశాల ప్రాంతంలో ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

# ఎస్ఐలుగా శిక్షణ పూర్తి

**ఘట్‌కేసర్, జనవరి 16, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐలు ఇంద్రారెడ్డి, మహేందర్‌లు శిక్షణ పూర్తి చేసుకొని వచ్చారు. గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఎస్ఐ శిక్షణకు వెళ్లి మూడు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకొని గురువారం తిరిగి పీఎస్‌లో ఎస్ఐలుగా చేరడంతో ఎస్ఐలు ఇంద్రారెడ్డి, మహేందర్‌లను ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పందిరి పరశురాం, డిఐ శ్రీనివాస్‌లు సత్కరించారు. ఎస్ఐ శిక్షణలో భాగంగా మూడు విభాగాలలో ఉత్తమ ఔట్డోర్, ఉత్తమ అల్రౌండర్, ఉత్తమ ఫైరల్‌గా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఎస్ఐ ఇంద్రారెడ్డిని శాలువాతో సన్మానించి పూలమొక్కను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు బి.ప్రభాకర్‌రెడ్డి, నర్సింహ్మా, శ్రీకాంత్, శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహార భద్రత కార్డులకు దరఖాస్తుల పరిశీలన ప్రారంభం

**దుద్యాల్,జనవరి 16, ప్రభాతవార్త:** మండలంలో నూతన రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. గతంలో మీసేవ ద్వారా మండలంలో వచ్చిన 629 దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రతి గ్రామంలో దరఖాస్తుదారునికి ఇంటికి వెళ్లి సేకరిస్తామని పర్యవేక్షణ అధికారి ఉప తహసిల్దార్ వీరేష్ బాబు తెలిపారు. ఆర్ఐ నవీన్ కుమార్ సూపర్వైజర్ గా జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్లు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో దరఖాస్తులను పరిశీలించి, అర్హులను గుర్తించి ఉన్నత అధికారులకు నివేదిస్తామన్నారు. మండల కేంద్రంలో 84, సోమ్లా నాయక్ తండాలో 12, అల్లిఖాన్ పల్లిలో 26, ఆలేడులో 30, కుదురుమల్లలో 58, సంగాయిపల్లిలో 25, లగచర్లలో 47, రోటిబండ తండాలో 12, ఈర్లపల్లిలో 19, సాగరం తండాలో 23, సంత్రకుంట తండాలో 8, చెట్టుపల్లి తండాలో 14, చిలుముల మైల్వార్ లో 25, నాజుఖాన్పల్లిలో 9, ఎక్కచెరువు తండాలో 15, అంసాన్ పల్లిలో 15,హస్నాబాద్‌లో 125మంది దరఖాస్తు చేసుకున్నట్లు పర్యవేక్షణ అధికారి వీరేష్ బాబు తెలిపారు.

## గట్టుమైసమ్మగుట్ట పరసరాల్లో పరిశుభ్రత పనులు

**ఘట్‌కేసర్,జనవరి16,ప్రభాతవార్త:**ఘట్‌కేసర్ మున్సిపల్ శ్రీగట్టు మైసమ్మగుట్ట పరిసరాల్లో గురువారం పారిశుద్య పనులు చేపట్టారు. ఈనెల 19న అమ్మవార జాతర ఉండటంతో మున్సిపాలిటీ నుంచి సిబ్బందిని కేటాయించి ఆలయ ప్రాంగణాలను శుభ్రం చేయించారు. మునిస్పల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తులు గుడారాలు ఏర్పాటు చేసుకొని వంట చేసుకుంటారని నీటి సరఫరా, పారిశుద్య సమస్యలు రాకుండా చూస్తామని తెలిపారు. గుట్టకు పెద్ద సంఖ్యలో భక్తులు వాహనాల్లో వచ్చే అవకాశం ఉండటంతో ఆమె ట్రాఫిక్ పోలీసులతో చర్చించి పార్కింగ్ కోసం స్థలం కేటాయించారు. జాతర సందర్భంగా గొడవలు, దొంగతనాలు, చైన్‌స్నాకింగ్, ఈవ్‌టీచింగ్ వంటి ఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శామీర్‌పేట, జనవరి 16, ప్రభాతవార్త:**
శామీర్‌పేటలోని 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని శామీర్‌పేట విద్యుత్ ఎఇ రాఘవేందర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. 11కెవి లియో మెరిడియన్ ఫీడర్ పరిధిలో, 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ శామీర్‌పేట పరిధిలో విద్యుత్ మరమ్మతు పనులు చెట్ల కొమ్మలు తొలగింపు నిర్వహిస్తున్నందునవిద్యుత్‌సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంద న్నారు. లియోమెరిడియన్ ఫీడర్‌తో పాటు ఉప్పర్‌పల్లి, కంట్రి హోమ్స్, ఓఆర్ఆర్ గార్డెన్స్, వాసవి, లియోనియా అవుట్ సైడ్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని వినియోగదారులు సహకరించాలని ఎఇ రాఘవేందర్‌రావు కోరారు.

# క్రికెట్ టోర్నీలో ఉదయ్‌నగర్ టీం విజేత

**ఆమనగల్లు, జనవరి17, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో జరిగిన నాగిళ్ల శంకర్‌స్మారక క్రికెట్ లీగ్ టోర్నీ విజేతగా ఉదయ్‌నగర్ టీం నిలిచింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో ఉదయ్‌నగర్ టీం ప్రత్యర్థి ఎలెవన్ ఫైటర్స్ జట్టుపై విజయం సాధించి విజయకేతనం ఎగురవేసింది. అనంతరం స్థానిక ఎస్సై బి. వెంకటేశ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండ్లి రాములు, నాగిళ్ల జగన్, కొమ్ము ప్రసాద్‌తో కలిసి విన్నర్,రన్నర్ టీంలకు షీల్డు,నగదు బహుమతులు అందజేశారు. ఈసంధర్భంగాఎస్సై వెంకటేశ్ మాట్లాడుతూ యువత క్రీడలను ఆదరించాలని, క్రీడలతో క్రమశిక్షణ, శారీరర ధృడ్యత్వం, సోధరభావం పెంపొందిస్తాయన్నారు. ప్రశాంత వాతావరణంలో జరిగే క్రీడలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆటలలో గెలుపోటములు సర్వసాధారణమని, ఓటములకు కృంగిపోకుండా గెలుపుకు కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో క్రీడలు నిర్వహించడం ప్రతిభ కల్గిన క్రీడాకారులకు ప్రయోజనం చేకూరి పైస్థాయికి వెళ్ళే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ప్రతిభ కల్గిన క్రీడాకారులను ప్రోత్సహించడం అందరి బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వహకులు ముక్కెరి ప్రవీణ్, టిల్లుయాదవ్, రాఘవేంద్ర, బంటియాదవ్, శివ, సూర్య, శ్రీధర్, బాలు, ఉదయ్‌నగర్ టీం మెంటార్స్ వడ్డెరాజు, ఎస్.యాదగిరి, అప్సర్, వస్పుల సాయిలు, గాజుల పవన్, పూసలి భాస్కర్, నవీన్, సలీమ్ ఉన్నారు.



కప్పు అందుకుంటున్న ఉదయ్‌నగర్ జట్టు సభ్యులు

## హెల్మెట్ ధరించడంపై వాహనదారులకు అవగాహన




వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**సంజీవరెడ్డినగర్, జనవరి 16 ప్రభాతవార్త:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా గురువారం మైత్రి వనం జంక్షన్ వద్ద మోటార్ సైకల్ ప్రయాణికులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, రోడ్డు ప్రమాదాల బారిన పడినప్పుడు హెల్మెట్ ఉండటం వల్ల ప్రాణాపాయ స్థితి నుండి బయట పడే ఆవశ్యకతను ట్రాఫిక్ పోలీసులు వివరించారు. ప్రయాణాల్లో హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో ప్లకార్డులు ప్రదర్శిస్తూ, వివిధ రకాల వీడియోలు, ఫోటోలు ( గతంలో హెల్మెట్ ధరించ కుండా ప్రయాణాల్లో జరిగిన ప్రమాదాలు ) చూపించి అవగాహన కల్పించారు. వెనుక కూర్చున్న వ్యక్తి ( పిలియన్ రైడర్ )కూడా హెల్మెట్ ధరించిన వారిని గుర్తించి, వారికి గులాబీలు, మిఠాయిలు పంచి ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సైదులు సత్కరించారు. మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండి, కచ్చితంగా హెల్మెట్ ధరించిన తర్వాతనే వాహనాలపై ప్రయాణం ప్రారంభించడంతో పాటు వెనుక ఉన్న సహ ప్రయాణికుడు కూడా హెల్మెట్ దరించేలా జాగ్రత్తలు తీసుకోవాలిని వాహనదారులను సూచించారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ..

### -20తులాలు బంగారుం, 5వేలు చోరీ..

**పేట్ బషీరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త**
సంక్రాంతి పండుగకు సొంత ఇంటికి వెళ్ళివచ్చేలోపు చోరీ జరిగిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సామల ఉదయ్ సాయి ప్రసన్న ప్రైవేట్ జాబ్ చేస్తూ, భార్య పిల్లలతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరిలోని పియా హోమ్స్, బౌద్ధ నగర్, వెన్నెలగడ్డలో నివాసం ఉంటున్నాడు. కాగా సంక్రాంతి పండుగకి భార్య, పిల్లలతో కలిసి వారి సొంత ఊరు ఖమ్మం పట్టణానికి ఈ నెల 12వ తేదీన వెళ్ళాడు. తిరిగి 15వ తేదీన ఊరి నుంచి తిరిగి వచ్చి చూసుకోగా ఇనుప బీరువా పగులగొట్టి సుమారు 20తులాలు బంగారం, 5వేల నగదు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు గుర్తించారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### బాగ్‌లింగంపల్లిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**చిక్కడపల్లి జనవరి 16 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లిలో ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని బుధవారం చిక్కడపల్లి పోలీసులు కనుగొన్నారు. 55 సంవత్సరాల వయస్సు గల ఓ వ్యక్తి మృతదేహం బాగ్‌లింగంపల్లిలోని శ్రీసాయిరామ్ మోటార్ సర్వీస్ వద్ద పడి ఉన్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ మౌనిక సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని శవాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ పర్యవేక్షణలో ఎస్ఐ మౌనిక కేసును నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహించారు. ప్రస్తుతం మృతదేహం గాంధీ మార్చురీలో ఉందని, ఈ వ్యక్తి సమాచారం తెలిసినా 8712661246కు సమాచారం అందించవచ్చు.

### బిజెపి నూతన మండల అధ్యక్షులకు సన్మానం

**పరిగి జనవరి 16 ప్రభాతవార్త :** పరిగి పట్టణంలో నూతనంగా ఎన్నికైన బిజెపిమండలఅధ్యక్షులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండలింటి రామచంద్రయ్య ఆధ్వర్యంలో పరిగి అసెంబ్లీ లో పార్టీ మండల అధ్యక్షులకు, జిల్లా కౌన్సిల్ సభ్యులకుఎస్వీగార్డెన్‌లో సన్మానం కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు, రాష్ట్ర బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప హాజరై మాట్లాడారు...నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపి, రాబోయే రోజుల్లో తమ మండలాలలో పార్టీ విస్తరణ జరిగేలా పనిచేయాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, ప్రజల తరఫున పోరాటం చేయాలని, పలు సూచనలను అందించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య గౌడ్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ,జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా,యాదయ్య, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య రెడ్డి, ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్,పరిగి పట్టణ అధ్యక్షులు గుండేపల్లి బాలకృష్ణారెడ్డి, పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, దోమ మండల అధ్యక్షులు మల్లేష్, కుల్కచర్ల మండల అధ్యక్షులువెంకటేష్, చౌడపూర్‌మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మహమ్మ దాబాద్ మండల అధ్యక్షులు నర్సింలు, అనసూయ, శ్రీశైలం, కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

### వైకుంఠధామం అభివృద్ధికి కృషి : చైర్మన్

**ఘట్‌కేసర్‌రూరల్,జనవరి16,ప్రభాతవార్త:**
పోచారంలోనివైకుంఠధామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ బి.కొండల్ రెడ్డి పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని పోచారంతో పాటు యంనంపేట్,అన్నోజిగూడ,నారాపల్లిలో నిర్మాణంలో ఉన్న వైకుంఠధామం పనులు త్వరితగతిన పూర్తికానున్నట్లు తెలిపారు. పోచారం వైకుంఠధామం పారిశుద్ధ్యపనులను జేసీబీ, డోజర్ సహాయంతో చేపట్టగా వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్‌మోహన్ రెడ్డి ఉన్నారు..

## జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

**తలకొండపల్లి జనవరి 16: ప్రభాతవార్త:**
మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి 83వ జయంతిని గురువారం నాడు తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సూదినిజైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైపాల్ రెడ్డి సేవలు తెలంగాణ రాష్ట్రంలో మరువలేని వని రాష్ట్రం ఏర్పాటుకు సంబంధించిన సూచనలను సలహాలు అందించిన మేధావని వారు కొనియాడారు. జైపాల్‌రెడ్డి నాయకత్వంలో దేశంలో అనేక అభివృద్ధి పథకాలకు పునాది వేశారని ఈ సందర్భంగా వారు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్‌రెడ్డి, జిల్లానాయకులు భగవాన్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు రాములు, దాసరియాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్‌నాయకులుకృష్ణ, రవీందర్ నరసింహ, బోళ్లయాదగిరి, వెంకటయ్య సురేష్ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

### సర్వే ఆధారంగానే కొత్త రేషన్ కార్డుల జారీ

**కొడంగల్,జనవరి 16ప్రభాతవార్త:** ఇంటింటి సర్వే ఆధారంగానే కొత్త రేషన్ కార్డుల జారీ జరుగుతుందని తహశీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ తెలిపారు.గురువారం వారు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ మండలం,మున్సిపాలిటీలో కొత్త రేషనర్ కార్డుల కోసం 1362 ధరఖా స్తులు అందినట్లు తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా జూనియర్ అసిస్టెంట్‌లు లబ్దిదారుల ఇంటికినేరుగా వెళ్ళి వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు.సర్వే పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

**సాగు భూములు గుర్తించేందుకు ఫీల్డ్ సర్వే**

రైతుభరోసాకోసం సాగుభూములు గుర్తించేందుకు ఫీల్డ్ సర్వే ప్రారంబించినట్లు కొడంగల్ తహశీల్దార్ విజయ్‌కుమార్,ఏడీఏ శంకర్‌రాథోడ్ తెలిపారు.ఈనెల 26 నుంచి సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందని వెల్లడించారు.20 వరకు జరిగే సర్వే అనంతరం సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను గ్రామపంచాయతీల్లో ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ పూజ,ఏఈఓ రాజురాథోడ్,సిబ్బంది పాల్గొన్నారు.

### నేటి నుండి గాజులరామారం చిత్తారమ్మ దేవి జాతర



**జీడిమెట్ల, జనవరి 16, ప్రభాతవార్త**
గాజులరామారం గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలు నేటి నుండి ఘనంగా జరగనున్నాయి. నేటి నుండి 25వ తేదీ వరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. సభ్యులు మాట్లాడుతూ 17న ఉదయం 8గంటలకు గణపతి పూజ, పుణ్యా వచనము, పంచగవ్యప్రాశన దీక్షధారణ మంటపారాధన, అగ్ని ప్రతిష్ఠాపణ చేస్తారు. 18న గవ్యాంత పూజలు, మూలమంత్ర జపము, ఆవాహియ దేవతాహోమాలు, చండీహోమము, పూర్ణా హుతి, బలిప్రధానం, ఋత్విక్ సన్మానము, పూలఘటం ఊరేగింపు సాయంత్రం 5గంటలకు గాజులరామారం నుండి శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయం వరకు జరుగును. 19న ఉదయం 3గంటలకు అభిషేకం, ఉదయం 4గంటలకు విజయ దర్శనం తర్వాత తలం బ్రాలతో (ఒడి బియ్యం) అమ్మవారి పూజలు ప్రారంభమవుతాయి. ఉదయం 11 గంటలకు భోనములు తీయరాదు. మధ్యాహ్నం 3 గంటలకు ఊరేగింపు గాజులరామారం నఉండి శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయం వరకు ఊరేగిపు పొడవునా పోతురాజు నృత్యం, వినోద కార్యక్రమాలు నిర్వహించబడును. 20న ఉయదం 11 గంటలకు రంగం దివ్వవాణి, 21,22,23,24 తేదీలలో కళ్యాణ మండపం వద్ద కుంకుమార్చనలు జరుగును. 25న ఉదయం 11గంటలకు అన్నదానం కార్యక్రమం జరుగును.

### ఏడుపాయల వనదుర్గ దేవస్థానం వద్ద ప్లాస్టిక్‌ను నిషేధించాలి



ఈటను ప్లాస్టిక్ విస్తర్లను నిషేధించాలని కోరుతున్న రవి యాదవ్

**జీడిమెట్ల, జనవరి 16, ప్రభాతవార్త**
మందిరంకు వద్ద వచ్చే భక్తులకు స్థానిక వ్యాపారస్తులు విషపూరితమైన ప్లాస్టిక్ ఇస్తున్నారని, వాటివల్ల పర్యావరణాన్ని పాడు చేస్తూ, భక్తుల ఆరోగ్యాలు చెడగొడుతున్నారని, ప్లాస్టిక్‌ను నిషేధించేలా చర్యలు తీసుకోవాలని గురువారం స్థానికంగా ఉండే జూనియర్ అసిస్టెంట్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అరటి, ఇస్తరాకులు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని లేనిచో స్టీల్ ప్లేట్లు, పింగాని ప్లేట్లు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈఓ స్పందిస్తూ స్థానిక నాయకులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. డ్యాం వద్ద ఈత రానివారు ఎంతో మంది మరణిస్తున్నారని ఈతరాని వారు నీటిలో దిగరాదని, ఈత ఒక సాధన అని బ్యానర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉండే నాయకులతోపాటు రవి యాదవ్, రాములు ముదిరాజ్, యోగేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ముషీరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** ఈనెల 18వ తేదీ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా, ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్‌లు తెలిపారు. గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్ కుటుంబ సభ్యులతో కలసి నారా చంద్రబాబునాయుడు నివాళులర్పిస్తారని, వారితో పాటు టీడీపీ జాతీయ కార్యదర్శి బక్కని నర్సింహులు, పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్ పాల్గొంటారని తెలిపారు. అనంతరం రసూల్‌పురా ఎన్టీఆర్ విగ్రహం నుండి అమరజ్యోతి ర్యాలీ, రాష్ట్ర కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వర్ధంతి సభ, రక్తదాన శిబిరం నిర్వహిస్తామని వివరించారు. అనంతరం మీమీ నియోజకవర్గాలలో, డివిజన్‌లలో ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించి, సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

### మోండా డివిజన్‌లో సమస్యలను పరిష్కరించాలి : కొంతం దీపిక



జీహెచ్ఎంసి డిసి సమ్మయ్యతో సమావేశమైన కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

**అడ్డగుట్ట,జనవరి 16 ప్రభాతవార్త:** మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో పారిశుద్ధ్య, ఓపెన్ నాలా,రోడ్ల వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వాటిని తక్షణమే పరిష్కరించాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక జీహెచ్ఎంసి బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యకు విజ్ఞప్తి చేశారు. గురువారం డిసితో పాటు వివిధ విభాగాల ఇంజనీర్లు, అధికారులతో సమావేశమై ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు గణేష్, నర్సింహా రావ్, అంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే శ్రీగణేష్



ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిహారీ అసోసియేషన్ అధ్యక్షులు ఉత్తమ్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,జనవరి 16 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో తలపెట్టనున్న బిహారి అసోసియేషన్ సమావేశానికి హాజరు కావాలని కోరుతూ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్‌కు బిహారి అసోసియేషన్ అధ్యక్షులు ఉత్తమ్ యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అదే విధంగా నియోజకవర్గంలోని వివిధ కాలనీల్లో, బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత సదానంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నేడే కంటోన్మెంట్ డిపోలో డయల్ యువర్ డిఎం

**కంటోన్మెంట్,జనవరి 16 ప్రభాతవార్త:** ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు వాటి పరిష్కారానికి శుక్రవారం సాయంత్రం 3 నుంచి 4 గంటల మధ్యలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని కంటోన్మెంట్ డిపో మేనేజర్ సుధాకర్ రావ్ తెలిపారు. నగరంలోని వివిధ రూట్లలో తమ డిపోకు చెందిన బస్ రూట్లలో ఏమైనా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సలహాలు, సూచనలు ఏమైనా ఉంటే 9959 226143 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# రేషన్‌కార్డు దరఖాస్తుదారుల వివరాలు సేకరణ

**సికింద్రాబాద్, జనవరి 16 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నియోజకవర్గంలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం వచ్చిన సంవత్సరమే ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. అప్పట్లో రేషన్‌కార్డుల కోసం లక్షల సంఖ్యలో కార్డుల కోసం దరఖాస్తులు అందాయి. అర్హులైన వారందనికి రేషన్‌కార్డులను ఇవ్వడం కోసం అధికారులు ఇంటింటికి దరఖాస్తుల ఇంటింటికి తిరిగి వివరాలను సేకరిస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు డివిజన్‌లలో వివరాలను సేకరిస్తున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులతో పాటు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం సిబ్బంది కూడా ఇందులో ఉన్నారు.

**బౌద్ధనగర్ డివిజన్‌లో...**
బౌద్ధనగర్ డివిజన్‌లో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించారు. దరఖాస్తు దారుల ఇంటికి



ఇంటింటికి వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను సేకరిస్తున్న అధికారులు

వెళ్లి వారి కుటుంబ సభ్యులు, ఆరి ఆర్థిక పరిస్థితిలాంటి వివరాలను సేకరించారు. వారికి బౌద్ధనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ ఇతర నేతలు వారికి సహకరించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్‌కుమార్ ఆదేశాల మేరకు నేతలు దరఖాస్తు దారుల నివాసాలను అధికారులు, సిబ్బందికి చూపించి సహకరించారు.

### ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్లు ధరించాలి : శంకర్ రాజ్



హెల్మెట్లు ధరించిన వాహన దారులకు గులాబి పువ్వులు అందజేసస్తున్న ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజ్ తదితరులు

**కంటోన్మెంట్,జనవరి 16 ప్రభాతవార్త:**
ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్లు ధరించి డ్రైవింగ్ చేయాలని ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసిపి శంకర్‌రాజు తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం తిరుమలగిరి చౌరస్తాలో ప్రయాణికులు హెల్మెట్లు ధరించిన వారికి ప్రశంసిస్తూ గులాబి పువ్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు ప్రిలియన్ రైడర్లు కూడా వ్యక్తిగత భద్రత కోసం హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్లు వాడకపోవడంతో రోడ్డు ప్రమాదంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహన చోదుకులు రోడ్డు భద్రతా సూత్రాలను తప్పని సరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్లు ధరించన వాహన దారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు, ఎస్ఐ శ్రీకాంత్, ఏ ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు వ్యాకరణ సిద్ధాంతకర్త చిన్నయ సూరి

-పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్



పాల్గొన్న పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్, కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు

**చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:**
తెలుగు భాషా వ్యాకరణంను సులభ శైలిలో అందించిన పరవస్తు చిన్నయ సూరి వ్యాకరణ సిద్ధాంత కర్త అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. గురువారం త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై గానసభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా పరవస్తు చిన్నయ సూరి యాది లో సంస్మరణ సమావేశం అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కొలేటి దామోదర్ మాట్లాడుతూ తెలుగు భాషవికాసానికి సూరి రచనలు దోహదం చేశాయన్నారు. బాలల కథా రచయిత చొక్కాపు వెంకట రమణ మాట్లాడుతూ చిన్నయ సూరి రచించిన 'నీతి చంద్రిక కథలు' పిల్లలకి ఆసక్తి కలిగి వినోదంగా వుండే రీతిలో నీతి నిజాయితీ ల విలువలు గురించి అవగాహన కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో కవి పెద్దూరి వెంకట దాసు, గాయని డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

### కార్యకర్తలకు, నాయకులకు తప్పక గుర్తింపు

-రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబిసి సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్



అడిక్‌మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన పాశం సాయికృష్ణయాదవ్‌ను సత్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

**చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:** పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు తప్పక గుర్తింపు ఉంటుందని రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన పాశం సాయికృష్ణయాదవ్ మర్యాదపూర్వకంగా డాక్టర్ కె.లక్ష్మణ్‌ను కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బిజెపి నేతలు విన్ను మూదిరాజ్, లక్ష్మణ్‌రావు, ఎంసి. మోహన్, శేషసాయి, పవన్‌రెడ్డి, విజయానంద్, సాయిలు, కిషోర్, గౌరీశంకర్, నరేశ్; శోభాఠాకూర్, కౌండిన్యప్రసాద్, దర్గానర్సింగరావు, బాబు, చంద్రశేఖర్, జనార్దన్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం కలిగించాలన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.

### వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు..

**జగద్గిరిగుట్ట, జనవరి 16, ప్రభాతవార్త :** ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన గురువారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్టలో నివసం ఉండే దామెర రామచందర్ (65) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు షర్టు, ఫ్యాంట్ తో పాటు స్వెటర్ కూడా వేసుకుని ఇంట్లో నుండి బయటికి వెళ్ళాడు. ఎంతకి తిరిగి రాకపోవడంతో రామచందర్ భార్య శశికళ బంధువులను, మిత్రులను, తెలిసినవారిని, చుట్టుపక్కల అడిగినా ఆచూకి తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. తన భర్తకు అప్పుడప్పుడు మతిస్థిమితం సరిగ్గా ఉండదని తెలిపారు. ఈ మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### పారదర్శకంగా రేషన్ కార్డు లబ్దిదారుల ఎంపిక చేస్తున్నాం

- బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల సర్వేలో పాల్గొన్న కమిషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, జనవరి 16 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో రేషన్ కార్డు లబ్దిదారుల ఎంపికను పారదర్శకంగా చేపడుతున్నానమి కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని విద్యానగర్, గంధంగూడ, మాధవీనగర్ కాలనీలలో స్వయంగా కమీషనర్ శరత్‌చంద్ర తన సిబ్బందితో కలిసి దరఖాస్తు దారుల ఇంటికి వెళ్లి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రేషన్ కార్డు కావాలని దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఇంటికి మా సిబ్బంది వెళ్తున్నారని, ప్రజలిచ్చిన వివరాలన్నింటిని పరిశీలించి, అర్హులైన లబ్దిదారులకు మాత్రమే తెల్ల రేషన్ కార్డులు వచ్చేలా చూస్తామని వివరించారు. ప్రభుత్వ పతకాలు నిజమైన లబ్ది దారులకు మాత్రమే అందేలా ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తున్నామని, ఇందులో ఎవరి ఒత్తిడికి తలొగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ రేషన్ కార్డుల సర్వేను త్వరగా పూర్తి చేసి, లబ్దిదారులకు కార్డులు అందేలా చూస్తామని కమీషనర్ శరత్ చంద్ర తెలిపారు.

### హజ్రత్ అలీ జయంతి సెహ్రా ఊరేగింపు



**చార్మినార్.జనవరి 16.ప్రభాతవార్త:**
ఇమామ్ హజ్రత్ అలీ జయంతి సందర్భంగా పాతబస్తీ లో సెహ్రా ఉరేగింపు. జరిగింది.ఈ కార్య క్రమం లో ఎ.సి.పి. వెంకటేశ్వర రావు. సీరత్ అలీ కమిటి అధ్యక్షులు అలీ రాజా.బీజేపీ నాయకులు మీర్ ఫి రాసత్ అలీ తో పాటు పలువురు పాల్గొన్నారు.

### గాయత్రి నాట్య విలాసం మనోహరం




నృత్యం చేస్తున్న సిద్ధ కృష్ణ

**చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:**
ప్రముఖ నాట్య గురువు సుజాతా మూర్తి శిష్యురాలు గాయత్రి కాట్ర పల్లి కూచిపూడి నాట్య రంగ ప్రవేశం శ్రీ సిద్ధ కృష్ణ కూచిపూడి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడెమీ నిర్వహణ లో గురువారం శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై జరిగింది. తొలి అంశంగా గాయత్రి తన నాట్యాన్ని ప్రఖ్యాత నాట్య గురువు డాక్టర్ శోభా నాయుడు రూపకల్పన చేసినగణేశ స్తుతి ఆరంభించి నారాయణ తీర్థ తరంగం అలోకలే బాల కృష్ణంను లయ బద్ధంగా నర్తించారు. సిద్దేంద్ర యోగి విరచిత భామాకలాపంలోని ప్రవేశ దరువు భామనే సత్య భామనే అంశం లో, గాయత్రి పదముద్రలు అభినయనంలోనూ పరిణత ప్రదర్శించి ఆకట్టుకున్నారు. శివస్తుతి భోశంభో అంశంలో ముద్రలు అభివ్యక్తి ప్రశంసనీయం. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ నాట్య గురువు సలాది మృణాళిని పాల్గొని మాట్లాడుతూ గురువు సుజాత నాట్య ప్రతిభ గాయత్రి నాట్యం లో ప్రస్ఫుటం ఐనదని, ఉత్తమ గురువుకు ఉత్తమ శిష్యులు వుండటం ఇరువురి అదృష్టం అని అభినందించారు. మృదంగ కళా కారుడు రఘునందన్ కూచిపూడి నాట్య కళాకారిణి ఊర్వశి సతీష్ నర్తకి గాయత్రికి అభినందన తెలిపారు. గాయత్రి తన కుటుంబ సభ్యులు తాత కెకె గుప్తాలతో కలిసి గురువు సుజాత ను సత్కరించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బేగంబజార్,జనవరి 16ప్రభాతవార్త:**
రంగ్‌మహల్ 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 10గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బేగంబజార్ సిబిడి ఎడిఇ వెంకటేశ్వర్లు తెలిపారు. రంగ్‌మహల్,మెడికల్ కళాశాల,కాంప్లెక్స్,అధిత్య ఆసుపత్రి తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. సిబిఐ 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. గుజరాతీ గల్లీతదితర ప్రాంతాలు,ఇఎన్‌టి ఆసుపత్రి11 కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రామకృష్ణ థియేటర్,అప్పాబజార్,నోబల్‌ప్లాజా,విజయ్‌మార్కెట్ తదితర ప్రాంతాలలో విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేయడం జరుగుతుందన్నారు.

### లక్ష డప్పులు,వేల గొంతుల ప్రదర్శనను విజయవంతం చేయాలి : దరువు అంజన్న

**కంటోన్మెంట్,జనవరి 16 ప్రభాతవార్త:** ఎసీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ వచ్చే నెల 7న హైదరాబాద్‌లో తలపెట్టే లక్ష డప్పులు,వేల గొంతుల ప్రదర్శనను విజయవంతం చేయాలని, దానికి బీసీ కవులు, కళాకారులు, రచయితలు, మేధావి వర్గాలు సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నాయని ప్రముఖ కవి,గాయకులు దరువు అంజన్న తెలిపారు. గురువారం కంటోన్మెంట్ బాలంరాయిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 యేండ్ల పోరాట ఫలితం, ఎసీ వర్గీకరణ అమలు దగ్గర్లో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలన్నారు. ఎసీ వర్గీకరణ అనేది ప్రజా స్వామిక హక్కు అన్నారు. ప్రముఖ కవి సీనియర్ జర్నలిస్టు మోహన్ బైరాగి మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత అప్పగించిందన్నారు. దీనిని వెంటనే అమలు చే



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ కవులు,కళాకారుల నేత దరువు అంజన్న,ఇటుక శ్రీ కిషన్ మాదిగ తదితరులు

యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. జిల్లా ఉపాధ్యక్షులు ఇటుక శ్రీ కిషన్ మాదిగ, అధికార ప్రతినిధి డప్పు మల్లిఖార్జున్ మాదిగ, అధ్యక్షులు అజిత్ కళ్యాణ్ వాల్మీకి మంద మధుకర్, దుబ్బ మురళీ మాదిగ, బాబెందర్ మాదిగ, కొమ్ములు మాదిగ,రాగటి నరేశ్, ప్రవీన్ మాదిగ, తాండ్ర రంజిత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఛానల్ ను ఈదిన విక్టోరియా పేరు చరిత్రలో ఉంటుంది

**చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:** ఇంగ్లీష్ ఛానల్ ను ఈదిన తెలంగాణ మహిళ క్వీన్ విక్టోరియా పేరు చరిత్రలో నిలిచి ఉంటుందని వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పివి.నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్కులో ఇంగ్లీష్ ఛానల్ ఈదిన తొలి తెలుగు మహిళా గంధం క్వీన్ విక్టోరియాకు అభినందన సత్కార కార్యక్రమం పివి.నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ సుమారు 17 గంటలు 77 కిలోమీటర్ల పాటు ఇంగ్లీష్ ఛానల్ లో ఆమె పిన్ స్విమ్మర్ గా ఈదారని, ఇది స్విమ్మింగ్ ఎవరెస్టు అని కొనియాడారు. ఆమె సుందరయ్య పార్కు వాకర్ కావడం గర్వకారణమన్నారు. మరో ఏడు చానల్లలో ఈదటానికి ఆమె సిద్ధమవుతున్న నేపథ్యంలో అందరూ పూర్తిగా అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వంతో పాటు ఆమెను అనేక మంది ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పీవీ నిరంజన్ రెడ్డి తన బాధ్యతగా రూ.5వేల చెక్కును అందించి ప్రోత్సాహాన్ని అందించారు. తొలి తెలుగు మహిళగా ఇంగ్లీష్ ఛానల్ లో ఈది తెలంగాణ తోపాటు దేశం యొక్క ఖ్యాతిని నిలబెట్టినందుకు




పిన్ స్విమ్మర్ క్వీన్ విక్టోరియాను సత్కరిస్తున్న వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పివి.నిరంజన్‌రెడ్డి

హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ హైదరాబాద్ సెంట్రల్ కార్యదర్శి సైకం మనోహర్ రెడ్డి, కోశాధికారి మద్దెల దశరథ్, ఇంటర్నేషనల్ మాజీ ప్రెసిడెంట్ వి నాగభూషణం, ఇంటర్నేషనల్ మాజీ రీజనల్ కౌన్సిలర్ ఎస్.మురళీకృష్ణ, పూర్వ అధ్యక్షులు సలిపెల రమేష్ రెడ్డి, అంబటి శ్రీనివాస్ రెడ్డి శైలజా మోహన్, వాకర్స్ క్లబ్ సభ్యులు నిమ్మల రాజశేఖర్. టీ స్కైలాబ్ బాబు,పద్మ గౌడ్, బి. వెంకటస్వామి గౌడ్, సత్యనారాయణ, మాస్టర్ కృష్ణ, రఘురాం రెడ్డి, జీవన్ ఆదిత్య,వీరయ్య మానిక్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**బేగంబజార్,జనవరి 16ప్రభాతవార్త:** మహానగరంలో వాహనాదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాల్సిన అవసరం,భాధ్యత ఎంతైనా ఉందని నగర అదనపు ట్రాఫిక్ పోలీసు కమీషనర్ విశ్వప్రసాద్ అన్నారు.ఈమేరకు రోడ్డు సేఫ్టీ అవర్‌నేస్ కార్యక్రమాన్ని అబిడ్స్ జి.పి.ఓ సర్కిల్ వద్ద అఘాఖాన్ సొసైటి మెంబర్స్‌తో నిర్వాహించారు.ఈసందర్భంగా వాహనదారులకు ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.కారు డ్రైవింగ్ చేసేవారు సీట్ బెల్ట్ ధరించి వారికి డ్రామా రూపంలో ప్రదర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా అనుగుణంగా వాహనాలు కూడా పెరుగుతున్నాయన్నారు.వాహనాదారులు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలన్నారు.వాహనాదారులు నిర్ల



వాహనాదారునికి హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ అదనపు కమీషనర్ విశ్వప్రసాద్

క్ష్యం వహిస్తేవాహనాదారుల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందన్నారు.ఈకార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి అశోక్ కుమార్,అదనపుట్రాఫిక్ డిసిపి రామ్‌దాస్‌తేజా,ఎసిపి ఎర్ర,అబిడ్స్ ట్రాఫిక్ సిఐ రవికుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం హెల్మెట్‌ధరించిన వాహనాదారులకు ఫ్లవర్‌ను ఇచ్చారు

### ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ



**చిక్కడపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:**
ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లో గురువారం జాతీయ రోడ్డు భద్రతా మాసంలో భాగంగా ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లో అరోరా డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలిసి ట్రాఫిక్ నియమ నిబంధ నలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ వీరేశం లాంఛనంగా ప్రారంభిం చారు. జీబ్రా క్రాసింగ్ సిగ్నల్స్ పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్‌లను ఉపయోగించకూడదని, హెల్మెట్‌లను ధరించి వాహనాలను నడపాలని, సీటు బెల్టును విధిగా ధరించడంతో పాటు మత్తుపానీయాలను సేవించి వాహనాలను నడపరాదన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ల ప్రాముఖ్యతను వివరించి, ప్లకార్డులు ప్రదర్శించి పిలియన్ రైడర్లు హెల్మెట్ ధరించడాన్ని ప్రోత్సహించి డబుల్ హెల్మెట్ ధరించిన వారికి గులాబి పువ్వులు, చాక్లెట్లు పంపిణీ చేశారు.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NEAR NEILOFER HOSPITAL, RED HILLS, HYDERABAD. DISPUTE NO.263 OF 2024.**
Between:-
**M/s. Saptavandana Chits & Finances Pvt. Ltd., ...Disputant.**
And
**M/s. Anand Wood Works & Others ...Opponents**
**1. M/s. Anand Wood Works,** Rep. by Proprietor **Sri. A.Babu Rao,** Aged About57 yrs., Survey No.41,42, Narapally, Ghatkesar Mandal, Ranga Reddy District. O/o. 62, Opp: Happy Trade Centre, Opp: Clock Towers, S.D. Road, Secunderabad. R/o. H.No. 12-13-1240, Street.No.8, Tarnaka, Secunderabad.
**2. Smt. A. Jyothi,** W/o. A. Babu Rao, Aged about 52 Yrs., Occ: IT Holder, R/o. H.No.12-13-1240, Street.No.8, Tarnaka, Secunderanbad
**3. Sri. P. Kalyan Chakravarthy,** S/o. Late P.Satyanarayana Aged about 46, Yrs., Occ: Employee, O/o. M/s. Anand Wood Works, Survey No.41,42, Narapally, Ghatkesar Mandal, Ranga Reddy District. R/o. Flat.No.302/B, Dasaka Residency, R.K.H. Colony, A.S.Roa Nagar, Secunderabad
**4. Sri. A. Babu Rao,** S/o. A.Mallaiah, Aged about 57, Yrs., Occ: IT Holder, Rep. by Proprietor Sri. A.Babu Rao, Aged About57 yrs., Survey No. 41, 42, Narapally, Ghatkesar Mandal, Ranga Reddy District. R/o. H.No. 12-13-1240, Street. No.8, Tarnaka, Secunderanbad. **...OPPONENTS**
Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of **Rs.49,17,000/-**. The above claim petition is posted to dated **25-01-2025** for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 12.00A.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.
"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
**A. LAVAN KUMAR, Advocate**
#409, Swapnalok Complex, S.D.Road, Secunderabad.



**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NEAR NEILOFER HOSPITAL, RED HILLS, HYDERABAD. DISPUTE NO.264 OF 2024.**
Between:-
**M/s. Saptavandana Chits & Finances Pvt. Ltd., ...Disputant.**
And
**M/s. Anand Wood Works & Others ...Opponents**
**1. M/s. Anand Wood Works,** Rep. by Proprietor **Sri. A.Babu Rao,** Aged About57 yrs., Survey No.41,42, Narapally, Ghatkesar Mandal, Ranga Reddy District. O/o. 62, Opp: Happy Trade Centre, Opp: Clock Towers, S.D. Road, Secunderabad. R/o. H.No. 12-13-1240, Street.No.8, Tarnaka, Secunderabad.
**2. Sri. A. Babu Rao,** S/o. A.Mallaiah, Aged about 57, Yrs., Occ: IT Holder, Rep. by Proprietor Sri. A.Babu Rao, Aged About57 yrs., Survey No. 41,42, Narapally, Ghatkesar Mandal, Ranga Reddy District. R/o. H.No. 12-13-1240, Street.No.8, Tarnaka, Secunderanbad
**3. Smt. A. Jyothi,** W/o. A.Babu Rao, Aged about 52 Yrs., Occ: IT Holder, R/o. H.No.12-13-1240, Street.No.8, Tarnaka, Secunderanbad
**4. Sri. P .Kalyan Chakravarthy,** S/o. Late P.Satyanarayana Aged about 46, Yrs., Occ: Employee, O/o. M/s. Anand Wood Works, Survey No.41,42, Narapally, Ghatkesar Mandal, Ranga Reddy District. R/o. Flat.No.302/B, Dasaka Residency, R.K.H. Colony, A.S.Roa Nagar, Secunderabad. **...OPPONENTS**
Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of Rs.49,17,000/-. The above claim petition is posted to dated 25-01-2025for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 12.00A.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.
"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
**A. LAVAN KUMAR, Advocate**
#409, Swapnalok Complex, S.D.Road, Secunderabad.



**IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS :: AT : HYDERABAD O.S.No. 659 of 2024**
Between:-
**1. Smt. Ceema Madhavi: W/o Late Ceema Nagappa And 4 Others ...Plaintiffs**
And
**1. Tashildar / MRO: Saidabad Mandal, Hyderabad.**
**2. Tashildar / MRO, Ibrahimpatan Mandal, R.R. District.**
**3. All Concerned ...Defendants**
**NOTICE**
That the above named Petitioners are filed suit for declaration and subsequently that this Hon'ble Court was pleased to ordered for paper publication If any concerned person or persons claiming as the legal heirs of **Smt. Ceema Madhavi** W/o: Late: Ceema Nagappa S/o: Late: Shankarappamay present before above said Hon'ble Court on **29-1-2025, at 10-30. A.M,** along with related documents or else, this Hon'ble court may take appropriate steps for further proceedings.
**SCHEDULE OF PROPERTY ( A )**
All that house bearing Municipal No. 16-2-806/2/C, admeasuring 86.11 sq. yds or equivalent to 72.00 squre meters, situated at Shankeshwar Bazar, Saidabad, Hyderabad, bounded by: NORTH: Home of C. Ashok, SOUTH: Neighbour's, EAST: Lane, WEST: Neighbour's
**SCHEDULE OF PROPERTY ( B )**
All that the piece and parcle of unit No A-60, (South Part) (A-Phase) measuring area of 120 sq. yds or 100.33 sq. mtrs., in survey No. 284/ , Dream city-II, (Sagar Block) at Khalsaibrahimpatan Village, Ibrahimpatan Mandal, Ranga Reddy District, Under SRO, Ibrahimpatan, under Grampanchayath of Ibrahimpatan village bounded by: NORTH: Unit No.A-60 North part, SOUTH: Unit No. A-61, EAST: Unit No. A-55 part, WEST: Street No 4 ( 33 ft. wide road)
(By order of the Court)
**CH.V. MARUTHI KUMAR**
**PARDHA SARADHI**
**V. KIRAN KUMAR**
**Advocates**
H.No. 5-100, Bhavaninagar, Dilsukhnagar, Hyderabad
**9849433406, 040-24040812**



**PUBLIC NOTICE**
The General Public is hereby informed that my client **Sri. VUPPALA LAKSHMI NARAYANA,** S/o. VUPPALA KASI VISWANATHAM, aged about 78 years, Occupation: Business, R/o,Plot NO.138, H.No.5-7-348/WP, Sri Ram Nagar Colony, B.N. Reddy Nagar, Vanasthalipuram, Hyderabad-500 070, Ranga Reddy District, Telangana,has lost hisoriginal Link document i.e.Original Sale deed Document No.1613 of 1985 dated:04-05-1985, in transitby house shifting from Plot NO.120, H.No. 5-7-409/1, Sri Ram Nagar Colony, B.N. Reddy Nagar, Vanasthalipuram, Hyderabad-500 070. Whoever finds it is hereby requested to return the same to the undersigned immediately. Anyone found in possession inspite of this notice will be deemed to be in unauthorized and illegal possession of the same and shall be liable for prosecution for any misuse of the same.
**P. VENU GOPAL**
**ADVOCATE**
H.No.5-7-68, Ploto.207-209/B, B.N. Reddy Nagar, Vanasthalipuram, Hyderabad-500 070,
**Ph:9849367961, 8885414354**



**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE,MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI O S NO. 585 OF 2024**
BETWEEN:
**1. Vennamaneni Haritha,**
**W/o: Vennamaneni Sridhar Rao (Late),** Aged about :41, Occ: Private Employee
**2. Vennamaneni Anurag,**
**S/o: Vennamaneni Sridhar Rao (Late),** Aged about: 19, Occ: Student. Both are Both are R/o: F.No.308, Vivekananada Ambience, Road No 3, Gowthami Nagar, Kolan Raghava Reddy Function Hall, Hyderanagar, Hyderanagar, Po Kukatpally, Medchal Malkajgiri, TS-500072 **....Plaintiffs**
AND
**1. Tahasildar**
Mandal Revenue Officer
Medchal-Malkajgiri District.
**2. To whomever it may concern.**
Take notice that the plaintiffs filed the above suit for claim : suit for declaration-declare the plaintiffs as the absolute owners and possessors of suit schedule properties being the legal heirs of the deceased Vennamaneni Sridhar Rao vide **O S No. 585 of 2024.** When it came up for consideration the Hon'ble Court was pleased to direct the plaintiff to issue service of notice through paper publication to you and posted the matter for appearance on **24-01-2025 at 10.30 am.** Before the above court either in person or through your counsel. If neither of the parties appear on the above date above court the matter will be heard as per law.
(BY ORDER OF THE COURT)
**Aravind Rao, Advocate**
Office: Flat No: 1009, Tower 17, Provident By Kenworth, Shivarampally X Roads, Pillar No.293, Rangareddy, Telangana-500030 Mobile No.: 7989857568

## మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి చేసిన సేవలు ఎనలేనివి : వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్'

**మలక్ పేట ,జనవరి 16, ప్రభాతవార్త :** దివంగత మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని స్ఫూర్తి స్థల్ లోని ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే అహ్మద్ బలాల



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

**మలక్ పేట ,జనవరి 16, ప్రభాతవార్త :** మలక్ పేట్ నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్ పేట్ నియోజకవర్గం జిహెచ్ఎంసి అధికారులతో ఎమ్మెల్యే బలాల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడానికి ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ లు మల్లికార్జున్ వెంకన్న, సూపర్ వైజార్లు సత్యనారాయణ, హమ్మెద్, డివిజన్ అధ్యక్షుడు సైఫుద్దీన్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## 19న వాహనాల బహిరంగ వేలం

**తుర్కయంజాల్ జనవరి 16 ,ప్రభాతవార్త:** ఇబ్రహీం పట్నం ఆర్టీఏ పరిధిలో పన్నులు చెల్లించ కుండా, ఇతర కారణాలతో సీజ్ చేసిన వాహనాలను ఈ నెల 19న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఇబ్రహీంపట్నం ఆర్టీవో సుభాష్ చంద్రారెడ్డి తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నె గూడలోని ఇబ్రహీంపట్నం ఆర్టీఏ కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వేలం నిర్వహించనున్న ట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే అభ్యర్థులు రూ.500 దరఖాస్తు రుసుం, డిపాజిట్ రూ.2వేలు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని తెలిపారు. సీజ్ చేసిన వాహ నాల యజమానులు బకాయిలు చెల్లించి తమ వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలను కున్న వారు ఈ నెల 18లోపు ఆర్టీఏ కార్యా లయంలో సంప్రదించాలన్నారు. వేలంలో వేసే వాహనాల నంబర్లు, వివరాలు ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ సైట్లో అందుబాటులో ఉంచామన్నారు

## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు : సాలాం షాహిద్



బిల్ కలెక్టర్లకు సూచనలను ఇస్తున్న కార్పొరేటర్ సాలాం షాహిద్

**మలక్ పేట ,జనవరి 16, ప్రభాతవార్త :** అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందుతాయని చావుని డివిజన్ కార్పొరేటర్ సాలాం షాహిద్ పేర్కొన్నారు. చా వుని డివిజన్ కు చెందిన బిల్ కలెక్టర్ల తో ఆయన సమావేశాన్ని నిర్వ హించి తగిన సలహాలు, సూచన లు అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులు జారీ కోసం ఈ నెల 16వ తేదీ నుంచి వివరాలను సేకరించే కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. సిబ్బంది పూర్తిస్థాయిలో సమగ్రంగా వివరాలను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు .

## ఘనంగా గోదా రంగనాథుల కళ్యాణం



గోదా రంగ నాథుల కళాణ్యంలో పాల్గొన్న నల్ల రఘుమారెడ్డి సుమిత దంపతులు

**సైదాబాద్, జనవరి 16 ప్రభాతవార్త:** సంతోష్‌నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గోదా రంగనాథుల కళ్యాణాన్ని వీక్షించారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం పాలక మండలి మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి సుమిత దంపతులు, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ నర్సింగరావు తదితరులు కళ్యాణంలో పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో జైపాల్‌రెడ్డి కీలకపాత్ర : పరమేశ్వర్‌రెడ్డి



సూదిని జైపాల్‌రెడ్డి స్మారకానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నెక్లస్ రోడ్డులోని జైపాల్‌రెడ్డి స్మారక స్థూపాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డితో కలిసి ఆయన సందర్శించి నివాళులు అర్పించారు. అనతరం జరిగిన కార్యక్రమంలో ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జైపాల్‌రెడ్డి ఎంతో సేవ చేశారని, రాష్ట్రం కోసం జైపాల్‌రెడ్డి పలు త్యాగాలు చేశారని పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎఎస్ఐ హనుమా నాయక్‌కు ఎస్ఐగా పదోన్నతి



ఎస్ఐగా పదోన్నతి పొందిన హనుమ నాయక్‌ను అభినందిస్తున్న సిఐ అంజయ్య తదితరులు

**ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త :** ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న హనుమ నాయక్ ఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ నుంచి కుషాయిగూడకు పదోన్నతిపై ఆయన బదిలీ అయ్యారు. కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. సిఐ అంజయ్య ఆయనకు స్వాగతం పలికారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఎంతో కాలంగా పనిచేసిన హనుమా నాయక్ సేవలు అభినందనీయమని ఉప్పల్ సిఐ ఎలక్షన్‌రెడ్డి పేర్కొన్నారు. పదోన్నతి పొందిన హనుమ నాయక్‌ను సిఐ అభినందించారు.

## వరదనీటి కాలువలు నిర్మించి ముంపు సమస్యను పరిష్కరించాలి



సూర్యనగర్‌లో కార్పొరేటర్‌తో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్



ఆంధ్రకేసరినగర్‌లో ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్

**హయత్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త:** హయత్‌నగర్ డివిజన్ జీహెచ్ఎంసీకి చివరన ఉండడంతో మౌళిక వసతుల కల్పన నెమ్మదించిందని రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంతకేశవ్‌పాటిక్‌ను కోరారు. గురువారం కార్పొరేటర్ జోనల్ కమిషనర్‌తో కలిసి డివిజన్ పరిధిలోని సూర్యనగర్, ఆంధ్రకేసరి నగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... హయత్‌నగర్ డివిజన్‌లో మౌళిక సదుపాయాల కొరత ఉందన్నారు. చాలా కాలనీల్లో సీసీరోడ్లు వేయాల్సిన అవసరం ఉందన్నారు. తాగునీటి, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. దీనికోసం అవసరమైన మేర నిధులను విడుదల చేయాలన్నారు. సరైన వరదనీటి కాలువలు లేకపోవడంతో వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ల నుంచి వచ్చే వరదనీరు శారదనగర్, మోహిని ఎన్‌క్లేవ్, పరిసర కాలనీల్లో నిలిచిపోవడంతో వర్షాలు పడితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమిషనర్‌కు వివరించారు. వర్షాకాలంలో కాలనీలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. ఆంధ్రకేసరి నగర్ నుంచి నరసింహారావునగర్ వరకు వరదనీటి కాలువను నిర్మించాలని కోరారు. అనంతరం ఇంజాపూర్ రోడ్డులోని పీఆండ్‌టీ కాలనీ, గజ్జిపుల్లయ్య కాలనీలు సైతం వర్షాకాలంలో మునిగిపోతున్నాయని జైస్వాల్ ఫరి న్చర్ నుంచి మునుగనూర్ కల్వర్టు వరకు మరో వరదనీటి కాలువను నిర్మించడం ద్వారా కాలనీల ముంపు సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ పటిష్టమైన ప్రణాళికలతో వరదనీటి కాలువల నిర్మాణం చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డీసీ యాదయ్య, డీఈఈ దామోదర్, ఈఈ ఆశాలత, ఏఈ హేమునాయక్, ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బృందావన్ పార్కులో నాసిరకంగా ఓపెన్ జిమ్ పరికరాలు..!

### -తూతూమంత్రంగా పనులు ...పట్టించుకోని అధికారులు



రామంతాపూర్ బృందావన్ పార్కులో కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు దృశ్యం.



బృందావన్ పార్కులో ఏర్పాటు చేసిన ఎత్తులో ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు

**ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ పరికరాలు నాసిరకంగా ఉంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పార్కులో ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేయడంతో కొద్ది రోజులకే అవి పాడైపోతున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. రామంతాపూర్ డివిజన్ బృందావన్ పార్కులో రూ.14.50లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను గత అక్టోబరు 23న మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి చేతుల మీదుగా ప్రారంభించారు. అయితే పార్కులో ఉండాల్సిన ఎత్తు కంటే అడుగు ఎత్తులో పరికరాలు బిగించడంతో అవి ఉపయోగంలో లేకుండా పోతున్నాయి. చిన్నారులు, వృద్దులు వీటిని ఉపయోగించకుండా వదిలివేస్తున్నారు. పనులు చేసే సమయంలో పట్టించుకోవాల్సిన అధికారులు దీని గురించి సరైన శ్రద్ధ తీసుకోకపోవడంతో అవి వృధాగా మారుతున్నాయి. పరికరాలు కూడా పాత వాటికి రంగులు వేసి పెట్టారని, బేరింగ్‌లు పాడైపోయాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి చేస్తున్న పనుల విషయంలో అధికారులు సరైన శ్రద్ధ తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు స్పందించి పార్కులో నాసిరకంగా ఏర్పాటు చేసిన పరికరాలు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, పనుల విషయంపై విచారణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛానిచ్చి స్వాగతం పలుకుతున్న మేయర్ పారిజాత, కమీషనర్ సరస్వతి

**సరూర్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సుమారు రూ.45 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు గురు వారం జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరైన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి కార్పొరేషన్ చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శ్రీకా రం చుట్టారు. కార్పొరేషన్ పరిధిలో రూ.42 .98 కోట్ల చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు బడంగ్‌పేట్ రాఘవేంద్ర కాలనీలో రూ.65 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్‌కు, అల్మాస్‌గూడ రాజీవ్ గృహకల్పలో రూ.57 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖానకు, ఆర్‌విఆర్ కాలనీలో రూ.21.70 లక్షలతో చేపట్టిన పార్కు అభివృద్ధికి, బడంగ్‌పేట్ బట్టేల్‌గుట్ట పార్కుకు రూ.30 లక్షలతో నిర్మించిన మెట్లకు ప్రారంభోత్సవం చేశారు.

**బట్టేల్‌గుట్ట పార్కును సందర్శించిన పట్నం**

కాగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన పట్నం మహేందర్‌రెడ్డి బడంగ్‌పేట్‌కే తలమాణికంగా ఉన్న చారిత్రక బట్టేల్‌గుట్టపై కార్పొరేషన్ ఏర్పాటు చేసిన పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పార్కులో కలయ తిరిగి అక్కడి ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తూ గుట్టపై నుండి బడంగ్‌పేట్ అందాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమీషనర్ పి.సరస్వతి, డిఇఇ జ్యోతిరెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, కాంగ్రెస్ నాయకులు రాళ్ళ గూడెం శ్రీనివాస్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, అమృతానాయుడు, పెద్దబావి బాబు సుదర్శన్‌రెడ్డి, ఇక్కె శ్రీనివాస్ కురుమ, జెల్లా రమేష్‌గౌడ్‌లతో పాటు మున్సిపల్ కార్పొరే షన్ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు, కాలనీవా సులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మీర్‌పేట్‌లో

# కాషాయ జెండా ఎగురవేయాలి

**-అందెల శ్రీరాములు యాదవ్**



అందెల శ్రీరాములును సన్మానించి కృతజ్ఞతలు తెలుపుతున్న మీర్‌పేట్-1 బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతిచారి

**సరూర్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త:** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాషాయ జెండాను ఎగురవేయాలని మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ కార్పొరేషన్ భాజపా నూతన అధ్యక్షులకు సూచించారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్-1 బిజెపి నూతన అధ్యక్షునిగా నియమితులైన పసునూరి బిక్షపతిచారి, కార్పొరేషన్-2 అధ్యక్షునిగా నియమితులైన తులసి ముఖేష్ ముదిరాజ్‌లు గురువారం నాదర్‌గుల్‌లోని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కేంద్ర కార్యాలయంలో అందెలను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మేరకు బిక్షపతిచారి అందెల శ్రీరాములును శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అందెల కూడా నూతన అధ్యక్షులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌కు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పీఠాన్ని కమల కైవసం చేయాలని అన్నారు. ఇందు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్ళి అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చూడాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ఎప్పటికప్పుడు ఒత్తిడి చేస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. పార్టీ సీనియర్లను సమన్వయం చేసుకుంటూ వారి సలహాలను తీసుకుంటూ ముందుకు సాగాలని ఆయన నూతన అధ్యక్షులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు కీసర హరినాథ్‌రెడ్డి, కీసర జమున కృష్ణారెడ్డి, ఎ.భీమ్‌రాజ్‌లతో పాటు నాయకులు శ్యామ్ సుందర్, బచ్చనమోని కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, రుద్ర వెంకటేశ్, కార్తీక్ సాగర్, పాలెం నరేందర్ గౌడ్, శ్రీనివాసచారి, కృష్ణమాచారి, స్వర్ణచారి, ప్రభాకర్‌చారి, బ్రహ్మాచారి, రమేష్, చందు, గోపాల్, సత్తయ్య, మారుతీ, భాస్కర్ చారి, అనిల్, జైపాల్‌రెడ్డి, రాము చారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నేత మృతి పట్ల అరుణ్ పటేల్ సంతాపం



నవరంగ్‌గూడకు చెందిన బాబులు పార్థీవదేహాన్ని నివాళులు అర్పిస్తున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్ తదితరులు

**రామంతాపూర్, జనవరి 16 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ నవరంగ్‌గూడకు చెందిన జాజిమోగాల బాబు అలియాస్ బాబులు అకాల మృతి పట్ల ఉప్పల్ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్ తీవ్ర సంతాపం తెలిపారు. ఈ మేరకు గురువారం నవరంగ్‌గూడలోని ఆయన నివాసంలో బాబులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ బాబులు మృతి పార్టీకి తీరని లోటని, వారి కుటుంబానికి తన వంతు చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి షబ్బీర్, గౌస్, పరన్, డిజె రాజు, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త :** ఉప్పల్ దేవేందర్‌నగర్ పీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఉప్పల్ భగాయత్ ఎఇ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ దేవేందర్‌నగర్ పీడర్ పరిధిలోని 11 కెవి ఐడిఏ ఉప్పల్‌లో శుక్రవారం ఉదయం పదిన్నర నుంచి 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దేవేందర్‌నగర్ పీడర్ పరిధిలో దేవేందర్‌నగర్, లక్ష్మినారాయణకాలనీ,ద్వారక లేన్, తదితర ప్రాంతాల్లో

## బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో మాయావతి జన్మదిన వేడుకలు



మాయావతి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న బహుగుణ నాయక్

**సరూర్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి, యుపి మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు కేతావత్ బహుగుణ నాయక్ కేకు కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో నితిన్ కిశోర్, కిరణ్, శ్రీకాంత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ ప్రభుత్వ కాలేజీలో అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**సరూర్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ చలసాని ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలుగు సబ్జెక్ట్‌కు సంబంధించి ఖాళీగా ఉన్న అధ్యాపక నియామకానికి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పిజిలో మినిమం 55 శాతం మార్కులు పొందిన వారు, (ఎస్సీ, ఎస్టీలైతే 50 శాతం మార్కులు) దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆయన తెలిపారు. సంబంధిత సబ్జెక్ట్‌లో పిహెచ్‌డి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన వెల్లడించారు. బోధన అనుభవం ఉన్నవారికి వెయిటేజీ ఉంటుందనీ వారు తమ సర్వీస్ సర్టిఫికెట్‌ను సమర్పించాల్సి ఉంటుందని ఆయన సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు బయో మెట్రిక్ అటెండెన్స్ ప్రకారం గంటల పద్ధతిన గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 లోపు కాలేజీలో దరఖాస్తు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఇంటర్వ్యూ హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఉంటుందని ప్రిన్సిపల్ చలసాని ప్రసాద్ తెలిపారు.

## శ్రీహిల్స్ కాలనీ పార్కును కాపాడాలని కమిషనర్‌కు వినతి



కమిషనర్ సరస్వతికి వినతి పత్రం ఇస్తున్న బిఎస్‌పి అధ్యక్షుడు

**సరూర్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శ్రీహిల్స్ కాలనీ పార్కు స్థలాన్ని కాపాడాలని కమీషనర్ సరస్వతిని మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు కేతావత్ బహుగుణ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్‌ను కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్కు స్థలాన్ని కాపాడి అందులో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయించాలని కోరారు. అయితే తమ వినతికి కమీషనర్ సానుకూలంగా స్పందించారని బహుగుణ తెలిపారు.

## విజయదుర్గ పొదుపుసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**తుర్కయంజాల్ జనవరి 16 ప్రభాతవార్త :** విజయదుర్గ పొదుపు సంఘం అంచెలంచెలుగా ఎదిగి వేల మంది సభ్యులు, కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం ఎంతో గర్వకారణమని ఆ సంఘం సీఈవో సంగీత అన్నారు. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్ఆర్‌నగర్ కాలనీలో విజయదుర్గ పొదుపుసంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మర్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంగీత, సంఘ సభ్యులు మాట్లాడుతూ కేవలం పది మంది సభ్యులతో ప్రారంభమైన పొదుపు సంఘం నేడు ఈ స్థాయికి చేరడంలో సభ్యుల సహకారం మరువలేనిదన్నారు. నెలకు కేవలం రూ.100 పొదుపుతో ఈ సంఘం నడుస్తోందన్నారు. అతి తక్కువ వడ్డీతో సభ్యులకు రూ.2లక్షల వరకు రుణాలు సంఘంలో అందిస్తుందని అన్నారు. సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించామన్నారు. సభ్యులు చనిపోతే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. కొత్తగా చేరే సభ్యులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయదుర్గ పొదుపు సంఘం అధ్యక్షుడు గోదాసు భద్రయ్య, కార్యదర్శి ఆదిమూలం వెంకటాచారి, కోశాధికారి రాణి, సభ్యులు వట్నాల ధనుంజయగౌడ్, పొట్ల జంగయ్యగౌడ్, అంజమ్మ, పండాల కుమార్‌గౌడ్, పల్స హారిక, రాజుగౌడ్, గానుగు యాదగిరి, డిల్లి జగన్, పల్లె కుమార్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, మహిపాల్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.